www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

మంగళవారం,11, 06, 2024
హైదరాబాద్

సంపుటి: 2 సంచిక: 239

## రాజకీయాలకు...
# కేశినేని నాని గుడ్ బై



- పాలిటిక్స్ వదిలేస్తున్నట్టు ప్రకటన
- లోక్ సభ ఎన్నికల్లో నాని ఓటమి
- అందుకే కీలక నిర్ణయం

**విశాలభారతి,ఆంధ్ర ప్రదేశ్ :** ఏపీ ఎన్నికల ఫలితాల తరువాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. విజయవాడ మాజీ ఎంపీ కేశినేని నాని రాజకీయాల నుంచి ....మిగతా 3 లో




## సర్కారు బడిని...
# బాగుచేస్తాం

## ఇందుకు అందరూ సహకరించాలి

- టీచర్లు లేరని... విద్యార్థులు రావడం లేదు!
- విద్యార్థులు లేరని... టీచర్లు రావడం లేదు!
- కొన్ని బడుల్లో టీచర్ల సంఖ్య ఎక్కువుండటం దారుణం
- ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లు మొత్తం సర్కారు బడుల్లో చదివినోళ్లే
- సీఎం రేవంత్ రెడ్డి

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూళ్లలో చదివి పదోతరగతిలో 10/10 జీపీఎస్ సాధించిన విద్యార్థులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిభాపురస్కారాలు అందజేశారు. రవీంద్రభారతిలో విద్యార్థులతో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వందేమాతరం ఫౌండేషన్‌ను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిపై ముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. “కొంత కాలంగా ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యమవుతున్నాయి. స్కూళ్లలో టీచర్లు లేరని విద్యార్థులు రావట్లేదు.. విద్యార్థుల్లేరని బడులు మూసివేస్తున్నారు. ఇది కోడి ముందా, గుడ్డు ముందా అన్నట్లుగా తయారైంది. ప్రభుత్వం టీచర్లను పెట్టకపోతే.. విద్యార్థులు రారు.. విద్యార్థులు రావడం లేదనే నెపంతో సింగిల్ టీచర్ పాఠశాలలన్నింటినీ మూసివేసే పరిస్థితి కొనసాగింది. కొన్ని బడుల్లో విద్యార్థుల కన్నా టీచర్ల సంఖ్యే ఎక్కువగా ఉన్న పరిస్థితి. ఇలాంటి పరిస్థితులన్నింటినీ దృష్టిలో ఉంచుకొనే తక్షణమే 11వేల పైచీలుకు పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. సింగిల్ టీచర్ బడుల్ని మూసేయడానికి వీల్లేదని, తండాలు, గూడేల్లో, మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ బడులను నిర్వహించడం ద్వారా పేదలు, దళితులు, గిరిజనులకు విద్యను అందుబాటులోకి తీసుకురావాలన్న సంకల్పంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది.




మారుమూల ప్రాంతాల్లోనూ మెరుగైన విద్యనందించడమే మా ప్రభుత్వ లక్ష్యం” అన్నారు.

ప్రభుత్వ బడి విలువేంటో నాకు తెలుసు “వందేమాతరం ఫౌండేషన్‌కు అభినందనలు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్ని ప్రోత్సహించడం అభినందనీయం. ప్రభుత్వ బడుల్లో టాపర్లను నిజానికి ప్రభుత్వమే సన్మానించాలి. మట్టిలో మాణిక్యాలుగా రాణించిన విద్యార్థులు ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నారు. ఇప్పుడు సర్వీసులో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లలో 90 శాతం మంది ప్రభుత్వ బడుల్లోనే చదివారు. చాలా రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, కేంద్రమంత్రులు సైతం ప్రభుత్వ బడుల్లో చదివినవారే. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ. 80వేలు ఖర్చుపెడుతోంది. ప్రభుత్వం పెట్టే ఖర్చులో అధికశాతం టీచర్ల వేతనాలకే పోతోంది. ....మిగతా 2 లో

## వంద రోజుల్లో
# హామీలు నెరవేరుస్తాం

- తెలంగాణకు నిధులు తెస్తాం
- కాంగ్రెస్ కేంద్రంతో కలిసి పనిచేస్తుందనుకుంటున్నా
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రానున్న 100 రోజుల్లో బీజేపీ మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని హామీలను నెరవేరుస్తుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. ఢిల్లీలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణకు నిధులు తీసుకురావడంలో కృషి చేస్తానని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం.., కేంద్ర ప్రభుత్వంతో కలిసి పనిచేస్తుందని భావిస్తున్నట్లుగా ఆయన చెప్పారు. తాను పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని బండి సంజయ్ స్పష్టంచేశారు.



## రుణమాఫీపై ..
# రేవంత్ ఆరా

- విధివిధానాలు రూపొందించాలని అధికారులకు ఆదేశం
- 2 లక్షల రుణాలున్న
- వారి జాబితా సిద్ధం చేయాలని ఆర్డర్

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** రైతు రుణమాఫీకి సంబంధించి విధివిధానాలు రూపొందించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పంట రుణమాఫీ, ఇతర అంశాలపై వ్యవసాయ, సహకార శాఖ అధికారులతో సీఎం సోమవారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ అమలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రూ. 2లక్షల వరకు రుణాలు ఉన్న రైతుల జాబితాను సిద్ధం చేయాలన్నారు. పూర్తి స్థాయిలో బ్యాంకర్ల నుంచి రైతుల వివరాలు సేకరించి అర్హులను గుర్తించాలని తెలిపారు. కటాఫ్ డేట్ విషయంలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. కేవలం బ్యాంకుల నుంచే కాకుండా, పీఏసీఎస్ నుంచి పంట రుణాలు తీసుకున్న రైతుల వివరాలను అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. రూ. 2లక్షల రైతు రుణమాఫీ చేసేందుకు పూర్తి స్థాయి వివరాలతో పాటు అవసరమైన అంచనా వ్యయాన్ని రూపొందించాలని అధికారులకు సూచించారు. రుణమాఫీకి సంబంధించి విధివిధానాలను రూపొందించి స్పష్టమైన ప్రణాళికతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లో ఆగస్టు 15లోగా పంట రుణమాఫీ ....మిగతా 2 లో

## 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్...
# ఆమోదం

**విశాలభారతి,నేషనల్ బ్యూరో :** నరేంద్రమోదీ కొత్త ప్రభుత్వం కొలువదీరిన తర్వాత తొలి క్యాబినెట్ భేటీ జరిగింది. సోమవారం సాయంత్రం లోక్ కళ్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసంలో క్యాబినెట్ సమావేశమైంది. ఈ సమావేశంలో మంత్రులందరికి శాఖలను కేటాయించడంతోపాటు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.అందులో ముఖ్యంగా ప్రధానమంత్రి అవాస్ యోజన కింద 3 కోట్ల ఇళ్ల నిర్మాణానికి కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. అయితే ముందుగా ప్రధాని మోదీ రైతులకు సంబంధించి పీఎం కిసాన్ నిధి విడుదల దస్త్రంపై తొలి సంతకం చేశారు. దాంతో దేశంలోని 9.3 కోట్ల మంది రైతులకు రూ. 20 వేల కోట్ల ఆర్థిక సాయం అందనుంది. క్యాబినెట్ భేటీకి ముందు పీఎంవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న మోదీ.. సమయంతో సంబంధం లేకుండా విధులు నిర్వర్తించాలని అక్కడి అధికారులకు పిలుపునిచ్చారు.

## బీజేపీ గుప్పిట్లో...
# కీలక శాఖలు








## మోడీ 3.0 శాఖల కేటాయింపు

- కిషన్ రెడ్డి బొగ్గు, గనులు
- రామ్మోహన్ నాయుడుకు పౌరవిమానశాఖ
- బండి సంజయ్ కి (హెూంశాఖ సహాయ)
- పెమ్మసానికి (గ్రామీణాభివృద్ధి సహాయ)

**విశాలభారతి,నేషనల్ బ్యూరో :**

బీజేపీ కీలక శాఖలను తన గుప్పిట్లోనే ఉంచుకున్నది. మోదీ 3.0 కేబినెట్‌లో మంత్రులకు శాఖల కేటాయింపు పూర్తయింది. మంత్రులకు కేటాయించిన శాఖల వివరాలతో రాష్ట్రపతి భవన్ సోమవారం రాత్రి జాబితాను విడుదల చేసింది. ప్రధాని మోదీతో పాటు ఆదివారం 71 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇందులో 30 మంది కేబినెట్ మంత్రులు కాగా.. 36 మంది సహాయ మంత్రులు, ఐదుగురు స్వతంత్ర మంత్రులు ఉన్నారు. ....మిగతా 2 లో



## సీఎంగా చంద్రబాబు పేరును ..
# ప్రతిపాదించనున్న పవన్?

- బాబు ఇంటికి క్యూ కట్టిన మంత్రి ఆశావహులు
- గన్నవరం మధ్యలోని కేసరపల్లిలో కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం
- నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర 3వ ముఖ్యమంత్రిగా చంద్రబాబు

**విశాలభారతి,ఆంధ్రప్రదేశ్ :**

మంత్రివర్గ కూర్పుపై తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు తన నివాసంలో సుదీర్ఘంగా కసరత్తు చేస్తున్నారు. దీంతో మంత్రి వర్గంలో చోటు కోసం పలువురు ఆశావహులు ఆయన నివాసానికి క్యూ కట్టారు. తమ అధినేతను కలిసి ఆయన దృష్టిలో పడేందుకు ప్రయత్నిస్తు న్నారు. మరోవైపు, కూటమి ఎమ్మెల్యేలంతా మంగళవారం చంద్రబాబును ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నుకోనున్నారు.మంత్రివర్గంలో ....మిగతా 2 లో

## ఒక్కరే మూడోసారి ప్రధాని అవ్వడం చరిత్ర

- 1962 నుంచి ఒకే వ్యక్తి అవ్వడం అరుదు
- మోడీతో ఎంపీగా కొనసాగడం గర్వంగా ఉంది
- ఈటల రాజేందర్

2



# సీఎంగా బాబు పేరును ప్రతిపాదించనున్న పవన్?

**మొదటిపేజీ తరువాయి :**
చోటు కోసం ఆశావహులు అధినేత చంద్రబాబు నివాసానికి క్యూ కట్టారు. మంత్రివర్గ కూర్పుపై తన నివాసంలో చంద్రబాబు సుదీర్ఘ కసరత్తు చేస్తున్నందున, అధినేతను కలిసి ఆయన దృష్టిలో పడి ప్రసన్నం చేసుకునేందుకు ఆశావహులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. కూటమి ఎమ్మెల్యేలు రేపు చంద్రబాబు ని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎన్నుకోనున్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి అభ్యర్థి గా చంద్రబాబు పేరును ప్రతిపాదించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిని భాజపా ఎమ్మెల్యేలు బలపరచనున్నట్లు సమాచారం. విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో ఉదయం 9:30గంటలకు తెలుగుదేశం-జనసేన-భాజపాకూటమి శాసనసభ పక్ష సమావేశం నిర్వహించనున్నారు. ఎమ్మెల్యేలు చంద్రబాబుని శాసనసభ పక్ష నేతగా ఎన్నుకుంటూ ఏకగ్రీవ తీర్మానం చేయనున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ని ఎన్నుకుంటూ చేసిన తీర్మానాన్ని కూటమి తరఫున గవర్నర్ కు పంపనున్నారు. తీర్మానం అందాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటూ గవర్నర్ తెలుగుదేశం కూటమికి ఆహ్వానం పంపనున్నారు. 12వ తేదీ ఉదయం 11:27గంటలకు నవ్యాంధ్రప్రదేశ్ రాష్ట్ర 3వ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. విజయవాడ నుంచి గన్నవరం మధ్యలోని కేసరపల్లిలో కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి వేదికగా నిర్ణయించారు. పక్కనే జాతీయ రహదారికి తోడు సమీపంలో గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం ఉండటం, విజయవాడ నుంచి రాకపోకలకు సౌలభ్యంగా ఉండటంతో కేసరపల్లిని ఈ మెగా ఈవెంట్ కు వేదికగా తీర్చిదిద్దుతున్నారు. సుమారు 14 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో ప్రధాన వేదికను, ఇరువైపులా భారీ షెడ్లను నిర్మిస్తున్నారు. వేలాదిమంది కార్మికులు రాత్రి, పగలు తేడా లేకుండా పనులు చేపడుతున్నారు. ఆహ్వానితులకు పాసులు కేటాయించనున్నారు. ఇవన్నీ జీఏడీ విభాగం పర్యవేక్షిస్తుంది. ఇప్పటికే ప్రమాణ స్వీకారం ఏర్పాట్లకు నలుగురు ఉన్నతాధికారులతో ప్రభుత్వం కమిటీని వేసింది.

# సర్కారు బడిని... బాగుచేస్తాం



**మొదటిపేజీ తరువాయి :**
డీఎస్సీ ద్వారా త్వరలో 11వేలకు పైగా పోస్టులు భర్తీ చేస్తున్నాం. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడులపై అవగాహన కల్పించాలి. పిల్లలను చేర్పించకపోతే.. పాఠశాల మూతబడుతుందని తల్లిదండ్రులకు చెప్పాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నాకు వాటి విలువ బాగా తెలుసు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా వారికే ఇచ్చి నిధులు గ్రీన్ ఛానెల్ ద్వారా విడుదల చేయాలని ఆర్థికశాఖను ఆదేశించాం. రూ.2వేల కోట్లు.. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులను బాగు చేసేందుకు ఖర్చు చేస్తున్నాం" అన్నారు.

## సిలబస్‌లో మార్పులు.. విద్యాకమిషన్ ఏర్పాటు చేస్తాం!

"ప్రతి విద్యార్థికీ అమ్మఒడే తొలి పాఠశాల. రెసిడెన్షియల్ స్కూళ్లలో చిన్న చిన్న పిల్లల్ని చేర్పించడం ద్వారా వారిని అమ్మఒడికి దూరం చేస్తున్నారు. దీనివల్ల తల్లిదండ్రులు, పిల్లల మధ్య సంబంధబాంధవ్యాలు బలహీనపడుతున్నాయని ఒక నివేదికలో తేలింది. ఇదో సామాజిక సమస్యగా మారే ప్రమాదం ఉంది. గతంలో ఒకే సిలబస్‌ను ఏళ్ల తరబడి అమలు చేసేవారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్చలేదు. ఇకపై విద్యా కమిషన్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సిలబస్ మారుస్తాం. విలువైన సూచనలు ఎవరు చేసినా తప్పక పాటిస్తాం. ఇప్పుడు 10/10 జీపీఎస్ సాధించిన విద్యార్థులు మళ్లీ ఇంటర్‌లోనూ బాగా రాణించాలి. ప్రతి ఒక్కరూ డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నా" అని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, విద్యాశాఖ కమిషనర్ దేవసేన, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు రవీందర్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

# రుణమాఫీపై .. రేవంత్ ఆరా



**మొదటిపేజీ తరువాయి :**
చేసి తీరాలని సీఎం అధికారులకు తేల్చి చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడి విలువేంటో నాకు తెలుసు

వందేమాతరం ఫౌండేషన్‌కు అభినందనలు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్ని ప్రోత్సహించడం అభినందనీయం. ప్రభుత్వ బడుల్లో టాపర్లను నిజానికి ప్రభుత్వమే సన్మానించాలి. మట్టిలో మాణిక్యాలుగా రాణించిన విద్యార్థులు ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నారు. ఇప్పుడు సర్వీసులో ఉన్న ఐఏఎస్, ఐపీఎస్‌లలో 90 శాతం మంది ప్రభుత్వ బడుల్లోనే చదివారు. చాలా రాష్ట్రాల సీఎంలు, మంత్రులు, కేంద్రమంత్రులు సైతం ప్రభుత్వ బడుల్లో చదివినవారే. ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ.80వేలు ఖర్చుపెడుతోంది. ప్రభుత్వం పెట్టే ఖర్చులో అధికశాతం టీచర్ల వేతనాలకే పోతోంది. డీఎస్సీ ద్వారా త్వరలో 11వేలకు పైగా పోస్టులు భర్తీ చేస్తున్నాం. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ద్వారా తల్లిదండ్రుల్లో ప్రభుత్వ బడులపై అవగాహన కల్పించాలి. పిల్లలను చేర్పించకపోతే.. పాఠశాల మూతబడుతుందని తల్లిదండ్రులకు చెప్పాలి. ప్రభుత్వ పాఠశాలలో చదివిన నాకు వాటి విలువ బాగా తెలుసు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణ బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించాం. మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా వారికే ఇచ్చి నిధులు గ్రీన్ ఛానెల్ ద్వారా విడుదల చేయాలని ఆర్థికశాఖను ఆదేశించాం. రూ.2వేల కోట్లు.. శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ బడులను బాగు చేసేందుకు ఖర్చు చేస్తున్నాం" అన్నారు.

## సిలబస్‌లో మార్పులు.. విద్యాకమిషన్ ఏర్పాటు చేస్తాం!

"ప్రతి విద్యార్థికీ అమ్మఒడే తొలి పాఠశాల. రెసిడెన్షియల్ స్కూళ్లలో చిన్న చిన్న పిల్లల్ని చేర్పించడం ద్వారా వారిని అమ్మఒడికి దూరం చేస్తున్నారు. దీనివల్ల తల్లిదండ్రులు, పిల్లల మధ్య సంబంధబాంధవ్యాలు బలహీనపడుతున్నాయని ఒక నివేదికలో తేలింది. ఇదో సామాజిక సమస్యగా మారే ప్రమాదం ఉంది. గతంలో ఒకే సిలబస్‌ను ఏళ్ల తరబడి అమలు చేసేవారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మార్చలేదు. ఇకపై విద్యా కమిషన్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సిలబస్ మారుస్తాం. విలువైన సూచనలు ఎవరు చేసినా తప్పక పాటిస్తాం. ఇప్పుడు 10/10 జీపీఎస్ సాధించిన విద్యార్థులు మళ్లీ ఇంటర్‌లోనూ బాగా రాణించాలి. ప్రతి ఒక్కరూ డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటున్నా" అని సీఎం రేవంత్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డి, టీజీఆర్టీసీ ఎండీ సజ్జనార్, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, విద్యాశాఖ కమిషనర్ దేవసేన, వందేమాతరం ఫౌండేషన్ నిర్వాహకులు రవీందర్‌తో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు హాజరయ్యారు.

## లోక్‌సభ ఎన్నికల్లో నాని ఓటమి

టీడీపీ నుంచి రెండు పర్యాయాలు టీడీపీ పార్టీ నుంచి విజయవాడ ఎంపీగా కేశినాని నాని గెలుపొందారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికలకు ముందు అప్పటి అధికార పార్టీ వైసీపీలో చేరారు. సిట్టింగ్ ఎంపీకి వైసీపీ విజయవాడ లోక్‌సభ టికెట్ ఇచ్చింది. కానీ రాష్ట్రవ్యాప్తంగా కూటమి హవా కొనసాగడంతో కేశినాని నాని ఎన్నికల్లో ఓటమి చెందారు.

## సోషల్ మీడియాలో కేనినేని నాని పోస్ట్

ఎంతగానో ఆలోచించిన తరువాత రాజకీయాలకు దూరంగా ఉండాలని నిర్ణయం తీసుకున్నట్లు కేశినేని నాని తెలిపారు. పదేళ్ల పాటు విజయవాడ ప్రజలకు సేవలు అందించేందుకు అవకాశం కల్పించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. విజయవాడ పార్లమెంట్ సభ్యుడిగా రెండు పర్యాయాలు సేవ చేయడం అపూపమైన గౌరవంగా భావిస్తాను. ప్రజల మద్దతు, వారి దృఢసంకల్పం ఎంతో స్ఫూర్తినిచ్చాయి. రాజకీయాలకు మాత్రమే దూరంగా ఉంటా. కానీ విజయవాడ ప్రజల పట్ల నిబద్ధతతో ఉంటాను. విజయవాడ అభివృద్ధికి నా మద్దతు కొనసాగుతోంది. పొలిటికల్ జర్నీలో సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. ఎన్నో జ్ఞాపకాలు, మరిచిపోలేని అనుభవాలు నాతో ఉన్నాయి. విజయవాడ అభివృద్ధి, శ్రేయస్సు కోసం కొత్తగా ఎన్నికైన నేతలు పాటుపడాలని, వారికి అభినందనలు' అంటూ కేశినేని నాని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# ఒక్కరే మూడోసారి ప్రధాని అవ్వడం చరిత్ర

**విశాలభారతి,స్టేట్ బ్యూరో :** ఒకటే పార్టీ ఒక్కరే వ్యక్తి మూడోసారి ప్రధానమంత్రి అవ్వడం ఒక చరిత్ర అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కొనియాడారు. ఢిల్లీలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 1962 తర్వాత మూడోసారి ఒకే పార్టీ నుంచి ఒకే వ్యక్తి ప్రధాని అవ్వడం అరుదైన విషయంగా పేర్కొన్నారు. యావత్ దేశప్రజలు తమ ఆత్మను ఆవిష్కరించి ఓట్లు వేశారని వివరించారు. బీజేపీ 2014లో, 2019లో చేసిన అభివృద్ధికి ప్రజలు ఎంతగానో సంతోషించి మూడోసారి కూడా అధికారం అప్పజెప్పారని ఈటల తెలిపారు. దేశంలోనే పెద్ద నియోజకవర్గమైన మల్కాజిగిరి నుంచి దాదాపు నాలుగు లక్షల మెజారిటీతో తనను గెలిపించిన ప్రజలకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు. గతంలో రాష్ట్రంలో మంత్రిగా కొనసాగినప్పటికీ, కేంద్ర ప్రభుత్వంతో కలిసి మోడీ నాయకత్వంలో లోక్‌సభలో ఎంపీగా కొనసాగడం తనకు ఎంతో గర్వంగా ఉందని హర్షం వ్యక్తంచేశారు. దేశంలోని పేదరిక నిర్మూలనకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాజేందర్ అన్నారు. ఇదిలా ఉండగా కేంద్ర మంత్రులుగా నియామకమైన కిషన రెడ్డి, బండి సంజయ్ ని ఈటల రాజేందర్ మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా మల్కాజిగిరి ఎంపీగా ఈటల గెలవడంపై బండి సంజయ్ రాజేందర్ ను సన్మానించారు



# మంత్రులకే కేటాయించిన శాఖలు ఇవే

1. రాజ్‌నాథ్ సింగ్ (భాజపా)- రక్షణ శాఖ
2. అమిత్ షా (భాజపా)- హెూం మంత్రిత్వ, సహకార శాఖ
3. నితిన్ గడ్కరీ (భాజపా)- రోడ్లు, జాతీయ రహదారులు
4. జగత్ ప్రకాశ్ నడ్డా (భాజపా)- ఆరోగ్య, సంక్షేమంబీ రసాయనాలు, ఎరువులు
5. శివరాజ్ సింగ్ చౌహాన్ (కొత్త) (భాజపా)- వ్యవసాయం, రైతు సంక్షేమంబీ గ్రామీణాభివృద్ధి
6. నిర్మలా సీతారామన్ (భాజపా)- ఆర్థికంబీ కార్పొరేట్ వ్యవహారాలు
7. సుబ్రహ్మణ్యం జైశంకర్ (భాజపా)- విదేశీ వ్యవహారాలు
8. మనోహర్ లాల్ ఖట్టర్ (కొత్త) (భాజపా)- గృహనిర్మాణ, పట్టణభివృద్ధిబీ విద్యుత్తు
9. హెచ్.డి. కుమారస్వామి (కొత్త) (జేడీఎస్)- భారీ పరిశ్రమలు, ఉక్కు
10. పీయూష్ వేద్ ప్రకాశ్ గోయల్ (భాజపా)- వాణిజ్య, పరిశ్రమలు

%XX%. ధర్మేంద్ర ప్రధాన్ (భాజపా) - విద్య

12. జీతన్ రామ్ మాంఝి (కొత్త) (హెచ్ఎఎం) - సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు
13. రాజీవ్ రంజన్ (లలన్)సింగ్ (కొత్త) (జేడీయూ) - పంచాయతీరాజ్‌బీ మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ
14. సర్బానంద్ సోనోవాల్ (భాజపా)- షిప్పింగ్, పోర్టులు, వాటర్ వేస్
15. వీరేంద్ర కుమార్ (భాజపా)- సామాజిక న్యాయం, సాధికారత
16. కింజరాపు రామ్మోహన్ నాయుడు (కొత్త) (తెదేపా) - పౌర విమానయానం
17. ప్రహ్లాద్ వెంకటేష్ జోషి (భాజపా) - వినియోగదారుల వ్యవహారాలుబీ ఆహార, ప్రజాపంపిణీబీ నూతన, పునరుత్పాదక ఇంధనం
18. జుయెల్ ఓరం (కొత్త) (భాజపా) - గిరిజన వ్యవహారాలు
19. గిరిరాజ్ సింగ్ (భాజపా) - జౌళి పరిశ్రమ
20. అశ్వినీ వైష్ణవ్ (భాజపా) - రైల్వే, సమాచార - ప్రసారాలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్
21. జ్యోతిరాదిత్య సింధియా (భాజపా) - కమ్యూనికేషన్స్, ఈశాన్య ప్రాంత అభివృద్ధి
22. భూపేంద్ర యాదవ్ (భాజపా) - పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పులు
23. గజేంద్రసింగ్ షెకావత్ (భాజపా)- పర్యటక, సాంస్కృతికం
24. అన్నపూర్ణాదేవి (కొత్త) (భాజపా) - మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి
25. కిరణ్ రిజిజు (భాజపా) - పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాలు
26. హర్దీప్ సింగ్ పూరి (భాజపా) - పెట్రోలియం, సహజవాయువులు
27. మనస్సుఖ్ ఎల్. మాండవీయ (భాజపా) - కార్మిక, ఉపాధి కల్పన, క్రీడలు - యువజన వ్యవహారాలు
28. గంగాపురం కిషన్ రెడ్డి (భాజపా) - బొగ్గు, గనులు
29. చిరాగ్ పాసవాన్ (కొత్త) (ఎలేపీ- పాసవాన్) - ఆహార శుద్ధి పరిశ్రమలు
30. సి.ఆర్.పాటిల్ (కొత్త) (భాజపా)- జల్ శక్తి సహాయ మంత్రులు (స్వతంత్ర హెూదా)..
31. రావ్ ఇంద్రజిత్ సింగ్ (భాజపా) - గణాంకాలు, కార్యక్రమాల అమలు, సాంస్కృతిక
32. జితేంద్రసింగ్ (భాజపా)- శాస్త్ర సాంకేతిక,, భౌగోళిక శాస్త్ర, ప్రధానమంత్రి కార్యాలయం, సిబ్బంది వ్యహారాలు, పింఛన్లు, అణు ఇంధనం, అంతరిక్షం
33. అర్జున్ రామ్ మేఘ్ వాల్ (భాజపా)- న్యాయం, పార్లమెంటరీ వ్యవహారాలు
34. ప్రతాప్ రావ్ గణపత్‌రావ్ జాదవ్ (కొత్త) (శివసేన)- ఆయుష్, ఆరోగ్య - కుటుంబ సంక్షేమం
35. జయంత్ చౌధరి (కొత్త) (ఆర్ఎల్డీ)- నైపుణ్యాభివృద్ధి, ఆంత్రపెన్యూర్, విద్య సహాయ మంత్రులు
36. జితిన్ ప్రసాద (కొత్త) (భాజపా) - వాణిజ్య, పరిశ్రమలు, ఐటీ, ఎలక్ట్రానిక్స్
37. శ్రీపాద్ యశో నాయక్ (భాజపా) - విద్యుత్తు, కొత్త పునరుత్పాక ఇంధనం
38. పంకజ్ చౌధరి (భాజపా) - ఆర్థికం
39. క్రిషన్ పాల్ (భాజపా) - సహకారం
40. రామ్ దాస్ అఠావలె (ఆర్ పీఐ)- సామాజిక న్యాయం, సాధికారత
41. రామ్ నాథ్ ఠాకూర్ (కొత్త) (జేడీయూ) - వ్యవసాయ, రైతు సంక్షేమం
42. నిత్యానందరాయ్ (భాజపా)- హెూం
43. అనుప్రియ పటేల్ (అప్నాదళ్)- ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు - రసాయనాలు
44. వి.సోమన్న (కొత్త) (భాజపా)- జల్ శక్తి, రైల్వే
45. పెమ్మసాని చంద్రశేఖర్ (కొత్త) (తెదేపా)- గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్
46. ఎస్.పి.సింగ్ బఘేల్ (భాజపా)- మత్స్య, పశుసంవర్ధక, డెయిరీ, పంచాయతీ రాజ్
47. శోభా కరంద్లాజే (భాజపా)- సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, కార్మిక, ఉపాధి
48. కీర్తివర్ధన్ సింగ్ (కొత్త) (భాజపా)- పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పులు, విదేశాంగ
49. బీఎల్ వర్మ (భాజపా) - వినియోగదారుల వ్యవహారాలు, ఆహార - ప్రజా పంపిణీ, సామాజిక న్యాయం - సాధికారత
50. శాంతనూ ఠాకూర్ (భాజపా) - పోర్టులు, షిప్పింగ్, వాటర్‌వేస్
51. సురేష్ గోపి (కొత్త) (భాజపా) - పెట్రోలియం, సహజవాయువులు, పర్యటకం
52. ఎల్.మురుగన్ (భాజపా) - సమాచార - ప్రసారాలు, పార్లమెంటరీ వ్యవహారాలు
53. అజయ్ టమ్టా (భాజపా) - రోడ్డు రవాణా, హైవేలు
54. బండి సంజయ్ కుమార్ (కొత్త) (భాజపా) - హెూం
55. కమలేష్ పాశ్వాన్ (కొత్త) (భాజపా) - గ్రామీణాభివృద్ధి
56. భగీరథ్ చౌదరి (కొత్త) (భాజపా) - వ్యవసాయ, రైతు సంక్షేమం
57. సతీశ్ చంద్రదూబే (కొత్త) (భాజపా) - బొగ్గు, గనులు
58. సంజయ్ సేఠ్ (కొత్త) (భాజపా)- రక్షణ
59. రవ్‌నీత్ సింగ్ బిట్టూ (కొత్త) (భాజపా) - ఆహార శుద్ధి పరిశ్రమ, రైల్వేలు
60. దుర్గాదాస్ ఉయికె (కొత్త) (భాజపా)- గిరిజన వ్యవహారాలు
61. రక్షా నిఖిల్ ఖడ్సే (కొత్త) (భాజపా)- యువజన వ్యవహారాలు - క్రీడలు
62. సుఖాంత మజుందార్ (కొత్త) (భాజపా) - విద్య, ఈశాన్య ప్రాంత అభివృద్ధి
63. సావిత్రి ఠాకుర్ (కొత్త) (భాజపా)- మహిళా, శిశు సంక్షేమాభివృద్ధి
64. టోకన్ సాహు (కొత్త) (భాజపా) - గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాలు
65. రాజ్ భూషణ్ చౌదరి (కొత్త) (భాజపా)- జల్ శక్తి
66. భూపతిరాజు శ్రీనివాస వర్మ (కొత్త) (భాజపా) - భారీ పరిశ్రమలు, ఉక్కు
67. హర్ష్ మల్హోత్రా (కొత్త) (భాజపా) - కార్పొరేట్ వ్యవహారాలు, రోడ్డు రవాణా - హైవేలు
68. నిముబెన్ జయంతిభాయ్ బాంభణియా (కొత్త) (భాజపా)- వినియోగదారుల వ్యవహారాలు, ఆహార - ప్రజా పంపిణీ
69. మురళీధర్ మొహెూల్ (కొత్త) (భాజపా) - సహకార, పౌర విమానయానం
70. జార్జ్ కురియన్ (కొత్త) (భాజపా) - మైనారిటీ వ్యవహారాలు, మత్స్య - పశుసంవర్ధక - డెయిరీ
71. పబిత్ర మార్గరీటా (కొత్త) (భాజపా) - విదేశీ వ్యవహారాలు, టెక్స్‌టైల్స్

# బీజేపీ గుప్పిట్లో కీలక శాఖలు

**మొదటిపేజీ తరువాయి :**
ప్రధాని మోదీ వద్దనున్న శాఖలు: సిబ్బంది వ్యవహారాలు, పింఛన్లు, పబ్లిక్ గ్రీవెన్స్, అణు శక్తి, అంతరిక్షం, కీలక విధాన సంబంధిత అంశాలతోపాటు ఇతర మంత్రులకు కేటాయించని శాఖలు.




# రాజకీయాలకు కేశినేని నాని గుడ్ బై

**మొదటిపేజీ తరువాయి :**
తప్పుకున్నారు. రాజకీయాలకు రిటైర్మెంట్ నిర్ణయాన్ని సోషల్ మీడియా ఎక్స్ ద్వారా ప్రకటించారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా విజయవాడ స్థానం నుంచి పోటీ చేసిన కేశినేని నాని ఓడిపోయారు. టీడీపీ నుంచి బరిలోకి దిగిన సోదరుడు కేశినేని చిన్ని 2 లక్షల 82 వేల 85 ఓట్ల తేడాతో కేశినాని నానిపై ఘన విజయం సాధించారు.

# ముగిసిన పీజీఈసెట్

- ఫస్ట్ సెషన్ కు 96.22 శాతం హాజరు
- సెకండ్ సెషన్ కు 89.43 శాతం



**విశాలభారతి,స్టేట్ బ్యూరో:** ఎంఈ, ఎంటెక్, ఎంఫార్మ్, ఎంఆర్క్, గ్రాడ్యుయేట్ లెవల్ ఫార్మ్ డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన పీజీఈసెట్ పరీక్ష సోమవారం ముగిసింది. ఆన్‌లైన్ లో విధానంలో నిర్వహించిన ఈ పరీక్షకు ఫస్ట్ సెషన్ లో 96.22 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. సెకండ్ సెషన్ కు 89.43 శాతం మంది అటెండయ్యారు. హైదరాబాద్, వరంగల్ కేంద్రాలుగా ఈ పరీక్షను నిర్వహించారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

**▸▸ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష**



**విశాల భారతీ, స్టేట్ బ్యూరో :** వర్షాకాలంలో ఏలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్దంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాలు, వరదల పరిస్థితిపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో అధికారులతో మంత్రి సీతక్క సమీక్షించారు. పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ కమిషనర్, శాఖాపరమైన అధికారులు, జిల్లా అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై మంత్రి సీతక్క అధికారులతో చర్చించారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు ఉన్నందున, ముందస్తుగా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా కొత్త కనెక్షన్లు, పాత కనెక్షన్లపై సమీక్షించిన మంత్రి సీతక్క పాత గృహాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కుంటలు, చెరువులు, డ్యాంలు, రిజర్వాయర్లకు వస్తున్న వరదపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటిపంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. వర్షాల వల్ల పారిశుద్ధ్య లోపం, కలుషిత నీటితో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అవసరమైన చోట తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై అధికారులకు సూచించారు. హోటళ్లు, మార్కెట్లు, దుకాణాలలో నిల్వ ఉంచే వస్తువులపై నిఘా ఉంచాలని, వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటే వాటిని తాత్కాలికంగా నిషేధించాలని ఆమె స్పష్టం చేశారు.కోళ్ల ఫారంల యాజమాన్యాలను పారిశుద్ధ్యపై అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలను తొలగించుట, గుంతలు పూడ్చుట, నీటి నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్, ఫినాయిల్ చల్లడం లాంటివి మొదలు పెట్టాలన్నారు. జిల్లా, డివిజనల్ పంచాయతీ అధికారులు, సంబంధిత మండల పంచాయతీ అధికారులు ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని, త్రాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని సూచించారు. ఆరోగ్యశాఖ సహకారంతో ఓ ఆర్ఎస్ ద్రావణ ప్యాకెట్లు అందేటట్లు, వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాలన్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.

### లోతట్టు ప్రాంతాల ప్రగ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి

**▸▸ అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష**

**విశాల భారతీ, స్టేట్ బ్యూరో :** వర్షాకాలంలో ఏలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్దంగా ఉండాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాలు, వరదల పరిస్థితిపై డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సచివాలయంలో అధికారులతో మంత్రి సీతక్క సమీక్షించారు. పంచాయతీరాజ్ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్ కమిషనర్, శాఖాపరమైన అధికారులు, జిల్లా అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై మంత్రి సీతక్క అధికారులతో చర్చించారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు ఉన్నందున, ముందస్తుగా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మిషన్ భగీరథ పథకంలో భాగంగా కొత్త కనెక్షన్లు, పాత కనెక్షన్లపై సమీక్షించిన మంత్రి సీతక్క పాత గృహాలను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. కుంటలు, చెరువులు, డ్యాంలు, రిజర్వాయర్లకు వస్తున్న వరదపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.నీటిపంపిణీ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుని, చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి సీతక్క ఆదేశించారు. వర్షాల వల్ల పారిశుద్ధ్య లోపం, కలుషిత నీటితో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అవసరమైన చోట తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై అధికారులకు సూచించారు. హోటళ్లు, మార్కెట్లు, దుకాణాలలో నిల్వ ఉంచే వస్తువులపై నిఘా ఉంచాలని, వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటే వాటిని తాత్కాలికంగా నిషేధించాలని ఆమె స్పష్టం చేశారు.కోళ్ల ఫారంల యాజమాన్యాలను పారిశుద్ధ్యపై అప్రమత్తం చేయాలని, లోతట్టు ప్రాంతాలలో నీటి నిల్వలను తొలగించుట, గుంతలు పూడ్చుట, నీటి నిల్వ ప్రాంతాలలో బ్లీచింగ్, ఫినాయిల్ చల్లడం లాంటివి మొదలు పెట్టాలన్నారు. జిల్లా, డివిజనల్ పంచాయతీ అధికారులు, సంబంధిత మండల పంచాయతీ అధికారులు ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని, త్రాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయాలని సూచించారు. ఆరోగ్యశాఖ సహకారంతో ఓఆర్ఎస్ ద్రావణ ప్యాకెట్లు అందేటట్లు, వ్యాధుల నివారణ చర్యలు చేపట్టాల న్నారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్న మంత్రి సీతక్క, మహిళాశక్తి పథకం కింద పాఠశాల యూనిఫాం కుట్టడంపై దాదాపు పూర్తయిందని పాఠశాల ప్రారంభలోనే విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తామని తెలిపారు.జలను అప్రమత్తం చేయాలన్న మంత్రి సీతక్క, మహిళాశక్తి పథకం కింద పాఠశాల యూనిఫాం కుట్టడంపై దాదాపు పూర్తయిందని పాఠశాల ప్రారంభలోనే విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేస్తామని తెలిపారు.

# డిల్లీలో సామాజికం గల్లీలో భూస్వామికం

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా ప్రచార హస్త్రాలుగా కాంగ్రెస్ పార్టీ తీసుకున్న రాజ్యాంగ రక్షణ,సామాజిక న్యాయం,కుల గణన అనే అంశాలు ఆ పార్టీకి జీవగంజి పోసాయి.దశాబ్దాలుగా ఆదరణకు నోచుకోని ఎనుకబడిన కులాల అభ్యున్నతె కాంగ్రెస్‌ని తిరిగి నిలుపగలదిని,చారిత్రికంగా వెనుకబడిన కులాలను వారు విస్మరించిన విధానాన్ని సమీక్షించుకోక తప్పలేదు.వివిధ రాష్ట్రాల్లో అఖిలేష్ యాదవ్,సిద్ది రామయ్య,స్టాలిన్ లాంటి నాయకుల సహకారాలతోనె వారు ఈరోజు గౌరవించ దగ్గ సీట్లు గెలిచారన్నది వాస్తవం.ఉత్తరప్రదేశ్‌లో మండల్ ఉద్యమ వారసుడు అఖిలేష్ యాదవ్ దాటికి రాజకీయ ఉద్దండలు ఎవరు తాలలేక పోయారు.దేశవ్యాప్తంగా కాంగ్రెస్‌లో ఇటువంటి పరిస్థితులు పరిణమిస్తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం భిన్న వైకరిని కనబరుస్తుంది.సామాజిక తెలంగాణ,ప్రజా పాలన పేరుతో ఏర్పడిన ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని కేవలం ముఖ్యమంత్రి సామాజిక వర్గానికె పరిమితం చేసుకోని వారావారి కుటుంభాలలో సమాన వాటాలు పంచుకుంటున్నారన్న విమర్షలు వస్తున్నాయి.మెజారిటీ వర్గపు ప్రజల ప్రాతినిధ్యం లేని ప్రజా ప్రభుత్వం నడపడం తెలంగాణ కాంగ్రెస్‌కే సాధ్యమవుతుంది.

## అటకెక్కిన హామీలు

ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపు గుర్రాల పేరుతో అగ్రకులాలకె పట్టంకట్టిన పార్టీలు ఎంపి నామినేటెడ్ పదువుల్లో పూర్తిగ విస్మరించి బీసీలను కేవలం ఓట్లేసె యంత్రాలుగానె చూస్తున్నాయి.ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దూషించిన నాయకులను,అధికారులనే తిరిగి నియమించుకుంటు ఆరునెలలోనె ప్రజా మన్నలను కోల్పోయ్యింది ప్రభుత్వం.ప్రభుత్వ ఏర్పాటె లక్ష్యంగ భారి ప్రజాకర్షణ హామిలిచ్చిన కాంగ్రెస్ వాటి అమలలో సతమతమవుతుంది.ఉద్యమకారులకు ప్రభుత్వంలో భాగస్వామ్యం చేస్తమన్న ప్రభుత్వం వారిని గుర్తించడంలోనె విఫలమైంది.ప్రభుత్వ ఏర్పాటులో విద్యార్థినిరుద్యోగుల పాత్ర ఎనలేనిది,ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనె రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న నాయకులు ఇప్పటికి కొత్తగ ఒక్క నోటిఫికేషన్ కూడ ఇవ్వలేకపోవడం వారి ప్రభుత్వ ప్రతిష్టకు నిదర్శనం.విద్యా వ్యవస్థను పునరుద్ధరిస్తామన్న ప్రభుత్వ నూతన విద్యాసంవత్సరం మొదలవుతున్నా ఇంతవరకు పాఠశాల, ఉన్నత విద్యను పట్టించుకున్న పాపాన పోలేదు.రుతుపవనాల ఆగమనంతో గ్రామాలలో వ్యవసాయ పనులు మొదలు పెట్టి సన్న,చిన్నకారు రైతులు పెట్టుబడి సాయానికి ఎదురు చూస్తున్నారు.రైతు భరోసా పేరున ఏటా ఎకరానికి 15000 ఇస్తామన్న కాంగ్రెస్ గెలిచినాక వస్తున్న రెండో కారు పంటకు కూడ హామీలను అమలు చేసె ఆలోచన చేయ్యట్లేదు.

## కాలంచెల్లిన కామారెడ్డి డిక్లరేషన్

రాష్ట్రంలో 60 శాతానికి పైగ ఓట్లు కలిగిన వెనుకబడిన కులాలను ఆకర్షించడానికి కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధి రామయ్య సమక్షంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ని ప్రకటించారు.ఇన్నిరోజులు రాజకీయ అధికార విస్మరణకు గురైన బీసీ కులాలకు సామాజిక తెలంగాణ నిర్మాణం పేరుతో అధికారంలో భాగస్వాములను చేస్తమన్న హామీలతో ఆశలు చిగురించి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు ప్రజలు.కోరుకోని తెచ్చుకున్న నూతన ప్రభుత్వంలో ఆశించిన హామీలేవి ఇంకా ఆచరనకు నోచుకోలేదు.ఎన్నికల ముందు కులగణన చెస్తామన్న నాయకులు అధికారమొచ్చాక సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండానె కేవలం బీసీ కులగణన చేస్తామని అసెంబ్లీలో తీర్మాణం చేయడం ఆశ్చర్యకరం.అత్యంత వెనుకబడిన కులాలకు మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని....బీసీ కార్పోరేషన్ నుండి పది లక్షల రుణ సౌకర్యం కల్పిస్తమన్న ప్రభుత్వం పూర్తిగ విస్మరించింది.స్థానిక సంస్థలతో పాటు ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్‌లలో,మేయింటెనెన్స్ కాంట్రాక్టులల్లో 42% రిజర్వేషన్లు అమలు చేస్తమన్న ప్రభుత్వం వీటిని అమలు చెయ్యకుండానె స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించి చేతులు దులుపుకునె ప్రయత్నం చేస్తుంది.ఇకనైన బీసీలు జాగురతతో ఉండి వారి వాటా కోసం వారు పోరు చెయ్యకపోతె ఆత్మవంచనకే గురవుతారు.



బారి అశోక్ యాదవ్
టీఎస్ పీ రాష్ట్ర అధ్యక్షుడు
9581072140


# ప్రజావాణిలో పురుగుల మందు డబ్బాతో రైతు హల్‌చల్

**▸▸ దిగొచ్చిన అధికారులు**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** మామిడి పంట అమ్మి నెల రోజులైనా డబ్బులు ఇవ్వడం లేదని, అధికారులు కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిప్పించుకుంటున్నారంటూ ఓ రైతు ప్రజావాణిలో పురుగుల మందు డబ్బాతో హల్‌చల్ చేశాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లనెన్నెల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగింది. చిత్తాపూర్ గ్రామానికి చెందిన రామడుగు జనార్దన్ నెల క్రితం 6 టన్నుల మామిడి కాయల రైతు ఉత్పత్తి దారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో విక్రయించాడు.ఐకేపీ వారు హర్యానాకు చెందిన విగ్రో సంస్థతో కలిసి కొనుగోళ్లు చేపడుతుండగా, ఏ గ్రేడ్ మామిడి కిలోకు రూ.35 ,బీ గ్రేడ్‌కు రూ.30 చొప్పున ధర నిర్ణయించారు. పంట అమ్మి నెల కావస్తున్నా దాట వేస్తూ వస్తున్నారని మండిపడుతూ మరొక రైతు శ్రీనివాస్‌తో కలిసి సోమవారం ఐకేపీ కార్యాలయానికి వచ్చాడు. రూ.1.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జనార్దన్ మందు డబ్బాతో కార్యాలయం ముందు దాదాపు మూడు గంటల పాటు కూర్చున్నా అధికారు లెవ్వరూ రాలేదు. దీంతో ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజావాణికి జనార్దన్ మందు డబ్బాతో వెళ్లి తమకు న్యాయం చేస్తారా.. లేదా మందు తాగమంటారా అనడంతో ఎంపీడీవో దేవేందర్ కలగజేసుకొని ఫిర్యాదు తీసుకున్నారు. ఆపై ఎంపీడీవో జిల్లా ఐకేపీ డీపీఎం సంజీవ్‌కు పలుమార్లు ఫోన్ చేయగా, స్పందించలేదు. ఏపీఎంకు ఫోన్ కలిపి రైతు జనార్దన్‌తో మాట్లాడించారు. చివరకు కిలోకు రూ.35 చొప్పున ఇవ్వడానికి అధికారులు ఒప్పుకోవడంతో రైతు జనార్దన్ శాంతించారు.

# నేడు ఎడ్ సెట్ ఫలితాలు

**▸▸ మధ్యాహ్నం 3:30 గంటలకు రిలీజ్**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** రెండేండ్ల బీఈడీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించే ఎడ్‌సెట్ ఫలితాలను మంగళవారం మధ్యాహ్నం విడుదల చేయనున్నారు. తెలంగాణ ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ లింబాద్రి ఈ ఫలితాలను రిలీజ్ చేయనున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఈ ఫలితాలు అందుబాటులోకి వస్తాయని ఎడ్ సెట్ కన్వీనర్ సోమవారం ఒక ప్రకనటనలో తెలిపారు. ఇదిలా ఉండగా ఎడ్‌సెట్‌కు 33,879 మంది దరఖాస్తు చేసుకున్నారు. మే 23వ తేదీన ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్షను నిర్వహించారు. కాగా ఈ ఎగ్జామ్ కు 87 శాతం మంది హాజరయ్యారు.

# ఎమ్మెల్యేగా కల్పనా సోరెన్ ప్రమాణం

**▸▸ గత మార్చిలోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి**

**▸▸ గండేయ్ అసెంబ్లీ స్థానం ఉపఎన్నికల్లో గెలుపు**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో :** జార?ండ్‌లోని గండేయ్ అసెంబ్లీ స్థానం నుంచి ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో గెలుపొందిన కల్పనా సోరెన్ సోమవారం ఎమ్మెల్యేగా ప్రమాణం చేశారు. జార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్ సతీమణే కల్పనా సోరెన్. రాజ్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో అసెంబ్లీ స్పీకర్ రవీంద్రనాథ్ మహతో ఆమెతో ఎమ్మెల్యేగా ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో సీఎం చాంపై సోరెన్, జేఎంఎం కీలక నేతలు పాల్గొన్నారు.గండేయ్ ఎమ్మెల్యే (జేఎంఎం) సర్ఫరాజ్ అహ్మద్ రాజీనామా చేయడంతో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి దిలీప్ కుమార్ వర్మపై కల్పనా సోరెన్ 27 వేల ఆధిక్యంతో గెలుపొందారు. గత మార్చిలోనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. జార?ండ్ రాష్ట్రంలో విపక్ష ఇండియా కూటమి తరపున కీలక నేతగా ఉన్న కల్పనా సోరెన్ రాకతో రాష్ట్ర రాజకీయాల్లో కీలక మార్పులు జరుగుతాయని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇటీవల హేమంత్ సోరెన్ అరెస్టైన తర్వాత సీఎంగా ఆమెకు పగ్గాలు అప్పగిస్తారని ప్రచారం జరిగినా సీనియర్ నేత చాంపై సోరెన్.. సీఎంగా బాధ్యతలు చేపట్టారు.

# గురుద్వారాలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పూజలు



**▸▸ ప్రేమ,కరుణ,అంకితభవానికి సిక్కు మతం ప్రతీక**



**విశాలభారతి, కంటోన్మెంట్ :** సికింద్రాబాద్ గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో శ్రీ గురు అర్జన్ దేవ్ మహారాజ్ బలిదాన దినోత్సవం జరుపుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరై సికింద్రాబాద్ గురుద్వారాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సికింద్రాబాద్ గురుద్వారా సాహెబ్ ఆధ్వర్యంలో పేదలకు సేవలు అందిస్తున్న వైద్య కేంద్రాన్ని శ్రీ గణేశ్ సందర్శించారు. చికిత్స పొందుతున్న వారితో మాట్లాడి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.. సిక్కుల 5వ గురువు అయిన అర్జన్ దేవ్ మహారాజ్ సిక్కుల కోసం చేసిన త్యాగాలను, పోరాటాలను స్మరించుకున్నారు. కరుణ ప్రేమ అంకిత భావానికి మార్గదర్శకంగా సిక్కుల గురువు అర్జున్ దేవ్ మహారాజ్ ఖ్యాతి గాంచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిక్కు మత పెద్దలు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుల


# ముగిసిన శిక్షణ తరగతులు

▶▶ ఏఎస్పీ పారితోష్ పంకజ్



**భద్రాచలం, విశాలభారతి:** ఏఎస్పీ ఆదేశాల మేరకు సీఐ నాగరాజు భద్రాచలం సబ్ డివిజన్ పరిధిలో గల పోలీస్ ఆఫీసర్స్ కి జులై నుండి అమలులోనికి రానున్న నూతన చట్టాలు గురించి నాలుగు రోజులు శిక్షణ తరగతులును నిర్వహించారు. ఏఎస్పీ ముగింపు కార్యక్రమంలో పాల్గొని అందరికి సర్టిఫికెట్లు ప్రదానం చేసి క్రొత్త చట్టాలు రావాల్సిన ఆవశ్యకత గురించి వివరించినారు. ఈ ట్రైనింగ్ లో ప్రతిభ కనపరిచిన ఆఫీసర్స్ కి జ్ఞాపిక ఇచ్చి సత్కరించారు.

# గ్రామ ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల



| |
|---|
| [illegible] 21,58,329 [illegible] |
| [illegible] 20,78,550 [illegible] |
| [illegible] 19,48,591 [illegible] |
| [illegible] 17,29,270 [illegible] |
| [illegible] 17,22,115 [illegible] |
| [illegible] 16,62,144 [illegible] |
| [illegible] 7,08,586 [illegible] |
| [illegible] 6,67,624 [illegible] |
| [illegible] 5,14,931 [illegible] |
| [illegible] 3,85,631 [illegible] |
| [illegible] 2,86,498 [illegible] |
| [illegible] 26,500 [illegible] |
| [illegible] 9,000 [illegible] |

**దేవరుప్పుల, విశాలభారతి:** సింగ రాజుపల్లి గ్రామానికి సంబంధించిన ఆర్థిక పరిస్థితి పైన అదే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు ఇప్ప పృథ్వీ రెడ్డి శ్వేత పత్రం విడుదల చేశాడు. గత 5 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందిన నిధులు పెట్టిన ఖర్చుల వివరాలు గ్రామస్తులకు బహిర్గతపరిచారని, గత 5 సంవత్సరాల పాలనలో గ్రామానికి ఒక కోటి ముప్పయి ఎనిమిది లక్షల డెబ్బయి ఎనిమిది వేల ముప్పయి ఒక్క రూపాయల నిధులు వచ్చాయని,కాగా నిధులను ఉపయోగించిన వివరాల పట్ల గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతికి తావు లేకుండా ప్రతి సంవత్సరం ఇదే విధంగా శ్వేత పత్రం విడుదల చేస్తానని,ప్రతి పైసా గ్రామ అవసరాలకు వినియోగించేలా చూస్తానని, మండలంలోని ఇతర అన్ని గ్రామాల్లోని విద్యావంతులైన యువకులు ఇదే విధంగా తమ తమ గ్రామాలకు వచ్చిన నిధులు, చేసిన వ్యయాలకు సంబంధించిన వివరాలను గ్రామస్తులందరికీ తెలియజేయాలని పిలుపునిచ్చారు.

# ప్రతి అర్జీని పరిష్కరించాలి

▶▶ జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



**సూర్యాపేట, విశాలభారతి:** గ్రీవెన్స్ లో వచ్చే ప్రతి ధరఖాస్తుని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో డి ఎఫ్ ఓ సతీష్ కుమార్ జెడ్పిసిఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజుతో కలసి పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ లను డిఇఓకు, ఎంపీడీఓలకు, యంఈఓలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవ్, డిఈవో అశోక్,డీపీవో సురేష్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, డి ఎం హెచ్ వో కోటాచలం,డి టీడీఓ శంకర్, డి డబ్ల్యూవో వెంకటరమణ, ఏవో సుదర్శన్ రెడ్డి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చండి

**భీమదేవరపల్లి విశాల భారతి :** మండలంలోని రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చాలని బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ సోమవారం ఎంపీడీవో వీరేశంకి వినతి పత్రం అందజేశారు. అనంతరం పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ లే ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అమాయకమైన ప్రజల నుండి ముక్కు పిండి వసూళ్లకు పాల్పడుతున్నారని తద్వారా ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. డాక్యుమెంట్ రైటర్లు చేసిన రిజిస్ట్రేషన్ లను గత సంవత్సర కాలం నుంచి నేటి వరకు వెరిఫికేషన్ చేయాలని డి ఆర్,డి ఐ జి అధికారులు లను కలిసి విచారణ చేపట్టాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఏళ్ళ తరబడి ప్రైవేటు కార్యాలయంలో కొనసాగుతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ప్రభుత్వ భవనం లోకి మార్చాలని వారు విజ్ఞప్తి చేశారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళ చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సదానందం శ్రీనివాస్ రమేష్ వేణు సదానందం పృథ్వీరాజ్ భాస్కర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి సమస్యలు సత్వరమే పరిష్కరించాలి



**వనపర్తి విశాల భారతి:** ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్, వారి యంత్రాంగం చాలా చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి ప్రశంసించారు. ఎన్నికల కోడ్ ముగిసినందున సోమవారం ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించే కార్యక్రమం చేపట్టారు. ప్రజావాణి కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి అకస్మాత్తుగా హాజరై పరిశీలించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం హైదారాబాద్ లోని ప్రజాభవన్ లో జరిగే రాష్ట్ర ప్రజావాణి విభాగానికి ఇన్చార్జి అయిన ఆయన జిల్లాలో ప్రజావాణి ఏ విధంగా జరుగుతుంది స్వయంగా పరిశీలించి కలెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్, అదనపు కలెక్టర్ పరిశీలించి అక్కడే ఉన్న అధికారులకు ఆదేశాలు ఇవ్వడం, వెబ్ కాన్ఫరెన్స్ లో ఉన్న మండల స్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వడం కంప్యూటర్ లో ఆన్లైన్ చేయడం చూసిన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయానికి కావలసిన విత్తనాలు, ఎరువుల కొరత లేదని, రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా కల్పించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశ పెట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందని. తెలియజేశారు. ప్రజావాణి లో మొత్తం 70 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

### మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ ల సర్వే

గ్రామస్థాయిలో చేపడుతున్న ఇంటింటి నల్ల కనెక్షన్, సమస్యల పై సర్వే పకడ్బందీగా నిర్వహించాలని, రోజువారీ నివేదిక ఇవ్వాల్సిందిగా జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఇసుక రవాణా పర్మిషన్‌ను రద్దు చేయాలి

▶▶ పల్లా సుందర్ రాంరెడ్డి



**దేవరుప్పుల, విశాలభారతి :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానిక అవసరాల కోసం దేవరుప్పుల మండలంలోని వాగుపరివాహక ప్రాంతాల్లో వాగులోని ఇసుక వాడుకోవచ్చనే ఉత్తర్వులను ఆసరా తీసుకొని దేవరుప్పుల మండలంలోని రాంబోజీగూడెం చెక్ డ్యామ్ వద్ద పాలకుర్తి నియోజక వర్గంలో రిజర్వాయర్ల నిర్మాణ పనుల కోసం ఇసుక తరలించేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగానే చెక్డ్యామ్ ల వద్ద ఇసుక పేరుకపోయిందని,తీస్తే నీటి నిల్వలు పెరుగుతాయనే సంబంధిత అధికారుల నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో అసిస్టెంట్ జీవాల జీస్ట్ అండ్,అసిస్టెంట్ డైరెక్టర్స్ జనగామచే ప్రభుత్వ అనుమతులు వచ్చాయి. పదిరోజుల క్రితం గొల్లపల్లి చెక్ డ్యామ్ వద్ద నుంచి పాలకుర్తి రిజర్వాయర్ కు ఇసుక తరలించేందుకు యంత్రాలు దిగగా రాజకీయాలకతీతంగా రైతులు రెండు పర్యాయాలు అడ్డుకొని వెళ్లగొట్టారు. ఇదే క్రమంలో రెండు రోజుల క్రితం రాంబోజీగూడెంలోని వాగు నుంచి రిజర్వాయర్ కు ఇసుక తరలించేందుకు శనివారం మధ్యాహ్నం నుంచే ఇటాచీ యంత్రాలతో ఇసుక తీసి ట్రాక్టర్ల ద్వారా ఒడ్డుకు చేరుస్తున్నారు. వాగుపరివాహక ప్రాంతంలోని రైతులకు నష్టం వాటిల్లుతుందని రైతులు,ఆయా పార్టీల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు



**సైదాపూర్, విశాల భారతి :** మండల కేంద్రంలో హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు సైదాపూర్ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ ఆధ్వర్యంలో మానకొండూరు శాసనసభ్యులు, ఆరోగ్య ప్రదాత, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్, మిట్టపల్లి కిష్టయ్య,సారబుడ్ల రాజిరెడ్డి,ఆందె వెంకటేశ్వర్ రావు,వీరగోని సదానందం,ఎర్రల శ్రీనివాస్,దాసరి సందీప్ కుమార్, మోహన్ రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వదంతులు నమ్మొద్దు

▶▶ ఎస్ఎస్ఎకో మోటర్స్ యాజమాన్యం



**సూర్యాపేట, విశాలభారతి :** ఎస్ఎస్ఎకో మోటర్స్ పై వస్తున్న వదంతులు నమ్మొద్దని ఎస్ఎస్ఎకో మోటర్స్ యాజమాన్యం అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మంలోని ఎస్ఎస్ ఎకో మోటార్స్ షోరూమ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. రానున్న కాలంలో పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకొని సామాన్యుడు కూడా బ్యాటరీ వెహికల్స్ ని ఉపయోగిస్తారని, ఎస్ ఎస్ ఎకో మోటార్స్ కంపెనీ ప్రారంభించిన అనతి కాలంలోనే దక్షిణ భారతదేశంలో మంచి పేరు వచ్చిందని తెలిపారు. సమావేశంలో సూర్యాపేట షోరూం ప్రభుదేవా ఎంటర్ప్రైజెస్ యజమాని ఎన్. సైదులు, సామల రవికుమార్, కారంగుల లింగయ్య, సుధాకర్, రమేష్, నక్కరాజు, ఎస్ ఎస్ మోటర్స్ కంపెనీ లీగల్ అడ్వైజర్ కే. గోపి శంకర్ యాదవ్, పి. సైదులు, ఎన్. హరిష్, పాల్గొన్నారు.

# 'సర్కారు బడిలోన చదవాలిరా' మోటివేషన్ పాట విడుదల




**సైదాపూర్, విశాల భారతి :** రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ రాసిన సర్కారు బడి లోన చదవాలిరా అనే మోటివేషన్ పాటను బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ మనపల్లెమస్తి యూట్యూబ్ చానల్ ఆదివారం రాత్రి హుస్నాబాద్ లో మంత్రి కార్యాల యంలో పోస్టర్, పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్.. రచయిత గాయకుడు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించారు. ఈ పాటను అనపురం రమేశ్ గౌడ్ రాసి పాడగా ఫిమేల్ సింగర్ గా మంచాల నిఖిల పాడారు. మ్యూజిక్ విల్సన్ అందించగా డిఓపి సంతోష్ స్టార్ చేసినట్లు, అనంతరం బిసి సంక్షేమ నాయకులు మార్క అని ల్ గౌడ్ అనపురం రమేశ్ గౌడ్ ను శాలువాతో సన్మానించినట్లు, పలువురు అనపురం రమేశ్ గౌడ్ ను అభినందించినట్లు అనపురం రమేశ్ గౌడ్ తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ సీనియర్ నా యకులు కేడం లింగమూర్తి,కేతిరి లక్ష్మారెడ్డి,కర్ణకంటి మంజుల అనపురం శ్రీనివాస్,గడ్డం కనకయ్య, సారయ్య, పిల్లి రమేశ్, రాజు, వెన్నెల తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించాలి

- నీట్ పరీక్ష అవకతవకలపై విచారణ జరిపించాలి




**మహబూబాబాద్, విశాలభారతి :** నీట్ పరీక్షలో జరిగిన అవకతవకల పై న్యాయ విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సూర్య ప్రకాష్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాములోని అంబేద్కర్ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల జూన్ 4న విడుదలైన నీట్ పరీక్ష ఫలితాల్లో 67 మందికి 720 మార్కులకు గాను 720 మార్కులతో ఆల్ ఇండియా మొదటి రావడం అలాగే అందులో ఆరుగురు విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రం నుండి ఉండం పరీక్ష పత్రాలు లీకైనట్లుగా తీవ్రమైన అనుమానాలకు దారితీసిందని అన్నారు. గత సంవత్సరం ఇద్దరికీ అంతకుముందు నలుగురికి మాత్రమే 720 మార్కులతో ఆల్ ఇండియా ర్యాంకు వచ్చాయని కాని ఈ సంవత్సరం ఇంత మందికి ఎలా వస్తామని ప్రశ్నించారు. న్యాయబద్ధమైన సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో నిస్పాక్షికంగా విచారణ ఉండాలని, ఎవరైతే విచారణలో దోషులుగా తేలుతాతో వారిని కఠినంగా శిక్షించాలని, వెంటనే నీట్ 2024 పరీక్షను మళ్ళీ నిర్వహించాలని అలాగే సక్రమంగా ఏ పరీక్షను కూడా నిర్వహించలేనటువంటి ఎన్టిఏ(ఎన్టిఏ )ను రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ సూర్య ప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, బానోత్ సింహద్రి, నాయకులు గుండ్ల రాకేష్, మహేష్, మనోజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

● ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా, వినతి పత్రం అందజేత



**బయ్యారం, విశాలభారతి :** ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించకుండా పథకాన్ని నిర్వీర్యపరిచే కుట్రలను ప్రతిఘటించాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన దశల వారి ఆందోళన కార్యక్రమంలో భాగంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. 2005లో ప్రారంభమైన ఈ ఉపాధి హామీ పథకం వంద రోజుల పాటు లక్షలాది కుటుంబాలకు ఉపాధిని, ఆదాయాన్ని కల్పిస్తుందని, కానీ వంద రోజుల పని ఆదాయం కుటుంబానికి సరిపోవడంలేదని, రోజులు పెంచాల్సిన అవసరం ఉందని వారు సూచించారు. ప్రతిఏటా ఈ పాలకులు ఈ పథకానికి చాలినన్ని నిధులు కేటాయించకుండా నిధుల కొరతతో చేసిన పని దినాలకు కూలి ఇవ్వడం లేదని వారు విమర్శించారు. గత రెండేళ్లలో 8 కోట్ల మందిని ఉపాధి హామీ పథకం నుండి తొలగించినట్లు ఇటీవల పౌర సమాజ సంఘాలు విడుదల చేసిన నివేదికలో వెల్లడైందని, ఈ పథకం అమలుకు ప్రత్యేకంగా యంత్రాంగాన్ని కేటాయించలేదని, తక్షణమే యంత్రాంగాన్ని కేటాయించి పథకం సక్రమంగా అమలు జరపటానికి ప్రభుత్వం పూనుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్షుడు రామగిరి బిక్షం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మైదాన మండల కార్యదర్శి మాదంశెట్టి నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన దబ్బటి శేఖర్



**చౌటుప్పల్, విశాలభారతి :** వరంగల్ -ఖమ్మం - నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త దబ్బటి శేఖర్ క్యూ న్యూస్ కార్యాలయంలో తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దబ్బటి శేఖర్ మాట్లాడుతూ పట్టభద్రుల సమస్యలపై పోరాటం చేయాలని అండగా ఉండాలని కోరారు.

## పోలీస్ ప్రజావాణికి ఎనిమిది ఫిర్యాదులు



**వనపర్తి విశాల భారతి :** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వనపర్తి జిల్లా ఇన్చార్జ్ ఎస్పీ, నాగర్ కర్నూల్ ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, ఆదేశానుసారం వనపర్తి అడిషనల్ ఎస్పీ వీరా రెడీ ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది. జిల్లా నలుమూలల నుండి మొత్తం 08 ఫిర్యాద దారులు రావడం జరిగినది. అందులో పరస్పర గొడవలు 03, భార్యాభర్తల ఫిర్యాదులు 01, భూ తగాదా ఫిర్యాదులు 04 వచ్చాయని పోలీసు ఉన్నత అధికారులు వెల్లడించారు.

## ఆకస్మిక తనిఖీలు చేపట్టిన జిల్లా వైద్యాధికారి




**మహబూబాబాద్,విశాలభారతి :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి. కళావతి భాయి మహబూబాబాద్ పట్టణంలోని హాసిని ఫిజియోథెరపీ క్లినిక్, అరవింద్ హాస్పిటల్, రమేష్ చంద్ర మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్, కీర్తి హాస్పిటల్ తదితర హాస్పిటల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ -2010 ప్రకారం ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఆసుపత్రులు యాజమాన్యాలను కోరారు. ప్రతి హాస్పిటల్ నందు ఆక్ట్ ప్రకారం ఓ పి, సర్జరీలు వైద్యపరమైన సేవలకు రేట్ల పట్టికను పెట్టాలని ఆదేశించారు. అలాగే యాక్ట్ ప్రకారం ప్రతి హాస్పిటల్ డయాగ్నొస్టిక్ సెంటర్లు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి బి.కళావతి భాయి, కావేటి మంగమ్మ డి పి హెచ్ ఎన్ ఓ, మహేందర్ రెడ్డి,ఆరోగ్య విద్యా బోధకులు పాల్గొన్నారు.




## చట్టాలపై ప్రతి పోలీస్ సిబ్బంది అవగాహన కలిగి ఉండాలి

● జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సూర్యాపేట, విశాలభారతి :** నూతన చట్టాలపై ప్రతి పోలీసు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలని దీనికోసం జిల్లా పోలీసు సిబ్బంది అందరికీ విడతల వారిగా వారం రోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ అన్నారు. సోమవారం అదనపు ఎస్పి నాగేశ్వరరావుతో కలిసి జిల్లా పోలీసు కార్యాలయం నందు ఎస్పీ శిక్షణ తరగతులు ప్రారంభించినారు. ఈ తరగతులు సీనియర్ హైకోర్టు అడ్వకేట్, సెంట్రల్ డిటెక్టివ్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, తెలంగాణ పోలీస్ అకాడమీ అధ్యాపకులు సాంభ మూర్తి హాజరై వారం రోజులు శిక్షణను ఇస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ నూతన చట్టాలు అమలు చేయడానికి ప్రతి అంశం పై సిబ్బందికి అవగాహన, నైపుణ్యం ఉండాలని అప్పుడే కచ్చితంగా నూతన చట్టాలను అమలు చేయగలుగుతామని అన్నారు.

## హమాలీ కార్మికుల కూలిరేట్లకు ఒప్పందంపై చర్చలు జరపాలి



**వనపర్తి విశాల భారతి :** తెలంగాణ సివిల్ సప్లై హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో జిల్లా పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ డిఎం తరుపున ఆఫీసు సూపర్డెంట్ నాగేశ్వర్ వినతిపత్రం అందజేశారు. తెలంగాణ పౌరసరఫరాల సంస్థ హమాలీ ఎగుమతి దిగుమతి నూతన కూలిరేట్ల ఒప్పందానికై హమాలీ కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2023 డిసెంబర్ తో పాత కూల్ రేట్ల ఒప్పందం అగ్రిమెంటు పూర్తయింది . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై, జిసిసి 178 ఎం.ఎల్.ఎస్ పాయింట్లు 3260 మంది హమాలీ కార్మికులు పనిచేస్తున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పి.డి.ఎఫ్ ద్వారా పేద ప్రజలందరికీ , హాస్టల్స్ కు, అంగన్వాడీ కేంద్రాలకు, మధ్యాహ్న భోజనం నిర్వహించే పాఠశాలలకు నిత్యావసర సరుకులను చేరవేయడంతో కీలక భూమికను పోషిస్తున్నారు. హమాలీల అందరు అట్టడుగు వర్గాల కు చెందిన పేదలే ఈ వెనుకబడిన వర్గాల కార్మికులను ఆర్థికంగా ఆదుకునేటట్లు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సివిల్ సప్లై హమాలి యూనియన్ నాయకులు జి. కురుమయ్య, డి .కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నీటి పరీక్షలు జరిగేనా

● జీపీకి ఒకటి క్లోరోస్కాప్ కిట్ పంపిణీ
● కొన్ని జీపీల్లో కిట్లు కూడా ఓపెన్ చేయని వైనం

**భీమదేవరపల్లి విశాల భారతి :** కలుషిత నీటిని తాగి ప్రజలు అన్నారోగ్యం బారిన పడే ప్రమాదం ఉన%శీ%దున రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యమే లక్ష్యంగా గ్రామాలకు సరఫరా చేసే నీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. దీంతో ప్రభుత్వం నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించడానికి మిషన్ భగీరథ అధికారులకు, ప్రతి గ్రామపంచాయతీకి క్లోరోస్లోప్ కిట్లను అందజేసింది. గ్రామాల్లో నీటి పరీక్షల బాధ్యతను పంచాయతీ కార్యద ర్శులకు అప్పగించారు. నీటి పరీక్షలపై అధికారులు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కూడా కల్పించారు. మండలంలోని పలు గ్రామపంచాయతీలకు క్లోరోస్లోప్ కిట్లను అందజేశారు. నీరు సరఫరా చేసే ప్రతిరోజు నీటిని పరీక్షించిన తర్వాతనే నీటిని సరఫరా చేయాల్సి ఉంటుంది. అయితే ప్రజా రోగ్యంపట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మంచి నీరు తాగడం వల్ల వివిధ రకాల వ్యాధులు దరిచేరకుండా ఉంటాయి. కొన్ని గ్రామాల్లో నీరు రంగు మారి రావడంతో మురికినీరు కలుస్తుందన్న ఉద్దేశంతోనే క్లోరోస్లోప్ కిట్లను అందించింది. గ్రామాల్లో ఎక్కడా నీటి పరీక్షలు చేసిన దఖాలాలు కనిపించడం లేదు. దీంతో కిట్లు కూడా మూలనపడ్డాయి. అయితే ప్రతి గ్రామపంచాయతీకి కార్యదర్శి ఉండడంతో నీటి పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలని ప్రభుత్వ నిర్ణయించింది. అయినా గ్రామపంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గ్రామాల్లో నీటిని పరీక్షస్తారో..? లేదో..? వేచి చూడాలి.

## విన్నర్ గా నిలిచిన ఉజ్వల్ టీమ్

● వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్
● భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జివి రామిరెడ్డి



**భద్రాచలం, విశాల భారతి :** ఫుట్ బాల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం భద్రాచలంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో మే 1 నుండి జూన్ 10 వరకు 40 రోజులపాటు కోచ్ లు మల్లాడ విక్రం,ఎల్ పవన్ , పవన్ సందీప్, ఈ క్యాంపులో శిక్షణ ఇవ్వడమే కాకుండా వాళ్లకు ఫ్రెండ్లీ మ్యాచ్లు పెట్టి వాళ్లకు మెడల్స్ షీల్డ్ సర్టిఫికెట్లు కూడా ఇచ్చారు. నిర్వహించిన మ్యాచుల్లో 6 జట్లు తలపడగా 6 జట్లతో పోటీపడి విన్నర్స్ గా ఉజ్వల్ టీం నిలిచింది. ఈ ఉజ్వల్ టీం లోని సభ్యులు, గొంగడి సాహిత్ రెడ్డి, దుర్విన్, రుత్విక్, మన్మంత్, హస్మత్,, నితిన్ నివాస్, సుశాల్, వీరందరూ ఆటోలో మెరుగైన ప్రతిభను చూపడం వలన విన్నర్స్ గా రాణించారు. వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్ గారిని ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మధు ప్రసాద్ గారు మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, మరియు క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మధు ప్రసాద్, బోల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెబాట పట్టిన హాస్పిటల్ ఔట్సోర్సింగ్ కార్మికులు

● సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ.జే రమేష్
● హాస్పిటల్ చైర్మన్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు హామీ



**భద్రాచలం, విశాల భారతి :** ఏరియా శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్, ఇంటెన్సివ్ కేర్ యూ నిట్స్ లోప నిచేస్తున్న కాంట్రాక్ట్ ఔ ట్ సో ర్సి ం గ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న 4 నెలల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి సమ్మె చేపట్టారు. తెల్లవారుజాము నుండి శానిటేషన్ పనులు నిలిపివేయడంతో ఎక్కడికక్కడ శానిటేషన్ పనులు స్తంభించిపోయాయి. సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ జె రమేష్ ప్రారంభించి ఆయన మాట్లాడుతూ కార్మికుల ఆకలి బాధలు ప్రభుత్వానికి పట్టడం లేదని అన్నారు. ప్రతి నెల 7వ తేదీ లోపు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాలు చెల్లించాలని జీవోలో ఉన్నప్పటికీ సదరు కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు చెల్లించడం లేదని, పిఎఫ్ ఈఎస్ఐ లకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు కార్మికులకు తెలియచెప్పాల్సి ఉన్నప్పటికీ అలా చేయడం లేదని అన్నారు. కార్యక్రమంలో ఐద్వా పట్టణ కార్యదర్శి డి లక్ష్మి ,పట్టణ ఆఫీస్ బేరర్స్ ఎన్. లీలావతి, జి రాధా పట్టణ కమిటీ సభ్యులు కనక శ్రీ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకి ఘన నివాళులు



**చౌటుప్పల్, విశాలభారతి :** పట్టణ కేంద్రంలోని పత్రికల ఏజెంట్లు మరియు డ్యాన్స్ రూట్ ఆపరేటర్ల ఆధ్వర్యంలో పత్రిక సంస్థల దిగ్గజం చెరుకూరి రామోజీరావు మరనాణికి విచారం వ్యక్తం చేస్తూ వారి చిత్రపటానికి పూలమాల వేసి కొవ్వత్తులు వెలిగించి తధానంతరం మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. తధానంతర పలువురు మాట్లాడుతూ రామోజీరావు ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# మూడవసారి ప్రధానిగా... నరేంద్ర మోడీ

● భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి బీజేపీ



**వనపర్తి విశాల భారతి :** నరేంద్ర మోడీ మూడవ సారి ప్రధాన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో వనపర్తి పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో బిజెపి శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ.. భవిష్యత్ లో తెలంగాణాలో బీజేపీ బలపడి అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిదంగా రాబోయే ఐదేళ్లలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉండడంవల్ల తెలంగాణా మరింత అభివృద్ధి జరగబోతుందని, వికసిత్ భారత్ లక్ష్యంగా మోడీ పాలన కొనసాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి కేంద్రమంత్రి పదవి అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ని బలోపేతం చేసి నందుకు బండి సంజయ్ కి కేంద్ర మంత్రి బాధ్యతను అప్పజెప్పడం తెలంగాణ రాష్ట్రానికి బలోపేతం చేయడానికి నరేంద్ర మోడీ రాష్ట్రానికి రెండు కేంద్ర మంత్రి పదవి ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ పథకాలను తీసుకువెళ్లాలని వనపర్తి పట్టణ అధ్యక్షుడు నాయకులకు కార్యకర్తలకు బూత్ అధ్యక్షులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారు ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్నారు.



## పడాల వెంకటయ్యకు పరామర్శ

**శాలిగౌరారం, విశాలభారతి :** తిరుమలరాయిని గూడెం గ్రామం (మంగమ్మ గూడెం)కు చెందిన మాత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి పడాల వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు ఇంటి వద్ద చికిత్స తీసుకుంటున్నాడు.ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న మాజీ ఉమ్మడి మార్కెట్ చైర్మన్ చాడ సురేష్ రెడ్డి సోమవారం వెంకటయ్య ను పరామర్శించి ,ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో గుజిలాల్ శేఖర్ బాబు ,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం మాజీ డైరెక్టర్ పడాల సైదులు, వేముల గోపీనాథ్, ఎస్ రాజు, పడాల వెంకన్న ,పడాల సత్తయ్య, పెబెల్లా నరసింహ, నోముల బిరప్ప, కూరం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తలకు బీమా అండ

● గుంటకండ్ల జగదీష్ రెడ్డి



**సూర్యాపేట,విశాలభారతి :** గులాబీ జెండా గుండెకు హత్తుకొని నిత్యం ప్రజలతో మమేకమై కష్టసుఖాల్లో భాగస్వామ్యమయ్యే కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందని మాజీ మంత్రి ,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేటలోని క్యాంప్ కార్యాలయంలో తన నియోజకవర్గంలో ప్రమాదవశాత్తు మరణించిన ముగ్గురు బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు రెండు లక్షల చొప్పున బీమా చెక్ ల ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గులాబీ సైనికులకు రక్షణ కవచంల భీమా ఉపయోగపడుతుందని అన్నారు . కష్టసుఖాల్లో తోడుంటూ కుటుంబాలకూ బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెరుమాల అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఎంపీపీ నెమ్మాది బిక్షం, లవకుశ, రఫీ, బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు కరుణ శ్రీ,యూత్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం రైతుల సమస్యలపై దృష్టి సాధించాలి

● నేషనల్ బంజారా మిషన్ ఇండియా ఉపాధ్యక్షులు సేవలాల్ బావుజి.



**ఎల్బీనగర్ ,విశాలభారతి :** ప్రత్యేక తెలంగాణ ముఖ్యంగా రాష్ట్ర సాధన ఉద్యమం నిధులు, నీళ్లు,నియామకాలపై జరిగింది. గడిచిన పదేళ్లలో యువత ఆశించిన స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగలేదు. ఉన్నత విద్యను పూర్తి చేసుకుని చాలామంది ఉద్యోగ అవకాశాల కోసం వేచి చూస్తున్నారు. ప్రభుత్వం ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు గాను నోటిఫికేషన్ విడుదల చేయాలి. వాటితో పాటు రైతాంగ సమస్యలపై సైతం దృష్టిసాదించాల్సిన అవసరం ఉంది. రైతులు పండించిన పంటను అమ్ముకునేందుకు గిట్టుబాటు ధర లేకపోవడంతో నష్టపోతున్నారు. ప్రభుత్వమే రైతుల నుంచి నేరుగా గిట్టుబాటు ధరకు పండించిన పంటను కొనుగోలు చేసేలా విధానాలు రూపకల్పన జరగాలి అని నేషనల్ బంజారా మిషన్ ఇండియా ఉపాధ్యక్షులు సేవలాల్ బావుజీ ప్రభుత్వానికి పత్రిక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నకిరేకల్ ,విశాలభారతి :** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో 2012-2013 విద్యా సంవత్సరంలో నకిరేకల్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదో తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని అనంతరం వారికి చదువు చెప్పిన ఆనాటి ఉపాధ్యాయులు సుమిత్ర హెచ్ఎం , కవిత, సత్యవతి, రాంరెడ్డి, చల్మ రాజు, కృష్ణారెడ్డి, తిరుమలయ్య ఇంద్రసేన రెడ్డి, సత్యనారాయణ, వెంకట్ రావులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పోగుల నవీన్, గద్దపాటి నవీన్, రెమిడాల కళ్యాణ్, తీగల సంధ్య, పొన్న దిలీప్. వినోద్, సాయి, మహేష్ పాల్గొన్నారు.

# అభివృద్ధిలో కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యం పెరగాలి

- ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే నాణ్యమైన విద్య
- పురాతన పాఠశాల భవనాల స్థానంలో నూతన భవనాలు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు,విశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో పురాతన పాఠశాలల భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మాణాలకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనుల్లో కార్పోరేట్ సంస్థల భాగస్వామ్యం పెరగాలని విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా సంస్థల అభివృద్ధికి గ్లాండ్ ఫార్మ పరిశ్రమ అందిస్తున్న సహకారం అభినందనీయమని అన్నారు. పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామ పరిధిలోని డిఎన్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణ పనులకు సోమవారం స్థానిక ప్రజాప్రతినితో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో..గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో రెండు కోట్ల రూపాయల అంచనాలయంతో నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం.. విద్యారంగం అభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్ద ఎత్తున నిధులు కేటాయించడంతోపాటు.. 1100కు పైగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్యను అందించడం జరిగిందని తెలిపారు. పటాన్చెరులో కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యా సంస్థను ఏర్పాటు చేసి ఎడ్యుకేషనల్ హబ్ గా తీర్చిదిద్దామని తెలిపారు. తల్లిదండ్రులు నాణ్యమైన విద్య కోసం తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, వైస్ ఎంపీపీ స్వప్న శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఉపేందర్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కుమార్ గౌడ్, గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సిఎస్ఆర్ హెడ్ రఘురామన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రామకృష్ణ, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ ఫీజుల దోపిడిని అరికట్టాలి



- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్

**బయ్యారం, విశాలభారతి :** నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న వేళ ప్రవేట్ కార్పొరేట్ పాఠశాల కళాశాలలో ఫీజులో దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ఫీజులో నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సోమవారం బయ్యారం మండల కేంద్రంలోని పిడిఎస్యు నాయకులు శ్రీరామ్ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. బయ్యారంలో అనుమతులు లేకుండా కొన్ని బడా ప్రైవేట్ మరియు పాఠశాలలు ముందస్తు అడ్మిషన్లు చేస్తూ అడ్మిషన్లు చేయడమే కాకుండా రిజిస్ట్రేషన్ ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అదేవిధంగా ఫీజులు హద్దు లేకుండా మితిమీరి పెంచుతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి జలగలాగా పట్టిపీడిస్తున్నారని, పేద విద్యార్థుల రక్తం తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చెందారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచితంగా విద్యను అందించాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలల్లో పుస్తకాల దోపిడి అరికట్టాలని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కార్తీక్, శ్రీరామ్, మహేందర్, సంతోష్, జైపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే చేపట్టాలని వినతి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి విశాల భారతి :** వివిధ మండలాలలో, జిల్లా కేంద్రములో గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు నిధులు మంజూరై, పనులు ఆగిపోయాయని ఇట్టి పనులను వెంటనే చేపట్టాలని కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, నియోజకవర్గ నాయకులతో కలిసి సోమవారం కలెక్టర్ సమీకృత కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో వినతి పత్రం అందజేశారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ కోసం 5 కోట్లు మొదటి విడత, రెండో విడత 32 కోట్లు మంజూరయ్యాయని, వెంటనే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో బైపాసు రోడ్ పనులు ప్రారంభించాలి అని అన్నారు. అగ్రికల్చర్ కాలేజీ ఒక కోటి 50లక్షలు మంజూరు చేయడం జరిగిందని, అలాగే వనపర్తి పెబ్బేరు రోడ్ 9కి.మీ ప్రారంభించాలి అన్నారు. పాలిటెక్నిక్,నూతన హాస్టల్స్,ప్యాలెస్ ఆధునీకరణ చిట్యాల, పీర్లగుట్ట డబల్ బెడ్ రూమ్స్ దగ్గర కనీస సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్.టి సబ్ ప్లాన్ రోడ్స్ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ మున్సిపల్ ఛైర్మెన్ గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జెడ్పిటిసిలు పద్మ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రైతాంగానికి సకాలంలో విత్తనాలు అందించాలి




**కోదాడ, విశాలభారతి :** అఖిల భారత రైతు కూలీ సంఘం(%ూ×ఖమీ%) ఆధ్వర్యంలో కోదాడ ఆర్డిఓ కార్యాలయంలో రైతాంగ సమస్యలపై ఏఓ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎంఎస్) జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య పాల్గొని మాట్లాడుతూ మృగశిర కార్తె ప్రారంభమైనప్పటికీ రాష్ట్ర, జిల్లా స్థాయిలో వ్యవసాయ ప్రణాళిక నిర్దిష్టంగా ప్రకటించకపోవడం శోచనీయమని అన్నారు. కోదాడ డివిజన్లో ఎక్కువ భాగం వరి, పత్తి, మిర్చి పండిస్తారని వీటికి సంబంధించిన విత్తనాలు అందించలేక పోతున్నారని అన్నారు. దీనివలన రైతాంగం బయట నకిలీ విత్తనాలు కొనుక్కోవలసిన పరిస్థితికి నెట్టివేయబడుతున్నారని అన్నారు. సేంద్రీయ ఎరువులుగా ఉపయోగపడే జీలుగ, పిల్లి పెసర, జనుము లాంటి విత్తనాలను కూడా సరిపోను ఇవ్వలేకపోతున్నారని అన్నారు. రైతాంగానికి సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అన్ని సబ్సిడీపై అందించాలని, రైతుబంధు వెంటనే ఇవ్వాలని, రైతాంగానికి వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకి ఉచితంగా ఎరువులు విత్తనాలు సరఫరా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు మేకల కనకారావు, డివిజన్ నాయకులు అలుగుబెల్లి సత్యనారాయణ రెడ్డి, కోడి సైదులు, దూదియా, వి నరసింహారావు, ఉదయగిరి, కామల్ల నవీన్, డి రవి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# లిఫ్ట్ కాలువలపై పొరుగుసేవల ద్వారా ఉద్యోగాలు భర్తీ

- మంత్రి ఉత్తమ్

**కోదాడ, విశాలభారతి :** పాక్షికంగా ఉన్న చిన్న లిఫ్టుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని త్వరలో లిఫ్ట్ కాలువలపై పొరుగుసేవల ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడిగుంట్ల ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఇరిగేషన్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ లిఫ్టుల ద్వారా ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి కృషి చేస్తామని అన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రారంభమైనటువంటి లిఫ్టులను పునరుద్ధరించాలని, రిపేర్ లో ఉన్న మోటార్లను తరితగతిన మరమ్మత్తులు చేసి అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు.



ప్రస్తుతం కొత్త లిఫ్టుల నిర్మాణంలో కాంట్రాక్టర్లు పనులు త్వరగా పూర్తిచేసి అందించాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం త్వరలో లిఫ్ట్ కాలువలపై పొరుగుసేవల ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని తెలియజేశారు. లిఫ్టులలో ఎక్కడ ఎటువంటి సమస్య ఉన్న అధికారుల వెంటనే స్పందించి రిపేర్ చేయాలని సూచించారు. సమీక్ష సమావేశం రైతులు ప్రజాప్రతినిధులు వారి సమస్యలను వివరించారు. సంబంధిత అధికారులు వెంటనే ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. లిఫ్ట్ లో ఏర్పాట్లు బడ్జెట్ సంబంధించి వెంటనే తెలియపరచాలని అధికారులకు సూచించారు. చిన్న లిప్ ల ద్వారా ఎక్కువ ఎకరాలకు నీరు అందించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందని రైతులకు ప్రజాప్రతినిధులకు తెలియజేశారు. ఈ సమీక్ష సమక్షంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, కలెక్టర్ వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, లిఫ్ట్ ఇరిగేషన్ అధికారులు, రెండు నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులను కలిసిన గోదావరి అంజిరెడ్డి



పటాన్ చెరు,విశాలభారతి : కేంద్ర మంత్రులుగా నియమితులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి దంపతులు మర్యాద పూరకంగా కలిశారు. సోమవారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో వారిని కలిసి కేంద్ర మంత్రివర్గంలో స్థానం పొందినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమందర్, సంగారెడ్డి జిల్లా ఇంచార్జీ జయశ్రీ దేశ పాండే పాల్గొన్నారు.



# కూకట్ పల్లిలో నాలా పుడిక తీత పనులను త్వరగా పూర్తి చేయండి



**కూకట్ పల్లి,విశాల భారతి, :** కూకట్పల్లి నియోజకవర్గం అల్లాపూర్ మూసాపేట డివిజన్ పరిధిలోని రామారావు నగర్, కబీర్ నగర్, పాండురంగ నగర్, స్నేహపురి కాలనీ ప్రాంతాల్లోని పలునాలాలను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సోమవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. అధిక వర్షపాతం నమోదైన సందర్భంలో ఈ నాలా పక్కన ఉన్న ప్రాంతాలు ముంపునకు గురయ్యేప్రమాదం పొంచి ఉందని,దీంతో ప్రజలు నానా ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ఈ నేపథ్యంలో బండి రమేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నాలా పరివాహక ప్రాంతాన్ని,ఇక్కడ జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలం నేపథ్యంలో నాలా పక్కన ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నాలా పూడికతీత పనులను, రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేయాలని మున్సిపల్ ఎస్ ఇ చంద్రశేఖర్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు. రిటైనింగ్ వాల్ తోపాటు పైన స్లాబ్ వేసి పూర్తిగా మూసివేయాలని సూచించారు. లేనిపక్షంలో వర్షాకాలంలో దోమల ముసిరి, ప్రజలు వ్యాధిన పడే అవకాశం ఉందన్నారు. అవసరమైన పక్షంలో నాలాల నిర్మాణానికి మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు అయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మణ్, ఎ బ్లాక్ ప్రెసిడెంట్ తూము వేణు, పోటీ చేసిన కార్పొరేటర్లు సయ్యద్ బాబు, గోపాల్ రెడ్డి, గోపి శెట్టి రాఘవేంద్ర, డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సతీష్ గౌడ్ డివిజన్ నాయకులు నరసింహ యాదవ్, విఠల్ రెడ్డి, భరతమ్మ ,సీనియర్ నాయకులు ,డివిజన్ నాయకులు మారియో మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిగా బండి ప్రమాణ స్వీకారం.. గడపగడపకు స్వీట్ల పంపిణీ



- స్వీట్ల పంపిణీలో పాల్గొన్న కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

**చిగురుమామిడి, విశాల భారతి :** మూడవ సారి భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలో బిజెపి నాయకులు గడపగడపకు స్వీట్లు పంపిణీ చేశారు. బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల్లో అన్ని గ్రామాల నుండి కేంద్ర మంత్రి బండి సంజయ్ కి మంచి మెజార్టీని ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కంది శంకర్, మాచమల్ల బుజ్జన్న, బీజేపీ బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా హక్కు చట్టాలను అతిక్రమిస్తే ఉద్యమిస్తాం

- ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్
- ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకుడు షేక్ పాషా



**గార్ల ,విశాలభారతి :** ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పటించకుంట ప్రైవేట్ విద్యా సంస్థలలో అధిక ఫీసులు వసూలు చెయ్యొద్దని ఈ రోజు ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్యుఐ ఆధ్వర్యంలో స్థానిక గార్ల మండల కేంద్రం లోనే ప్రైవేట్ విద్యా సంస్థలను సందర్శించారు. ఈ సందర్భంగా మాగం లోకేష్, షేక్ పాషా మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యం విద్యార్థుల నుంచి వారి తల్లిదండ్రుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకోకుండా విద్యా సంస్థలకు మద్దతుగా వ్యవహరిస్తున్న మండల విద్యా శాఖ అధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంఈఓ పట్టించుకోక పొగ జిల్లా విద్యా శాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అకడమిక్ ఇయర్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో పాఠశాలలను పట్టించుకోవడం లేదని అన్నారు.

## కులగణన ప్రక్రియను ప్రారంభించండి

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ విజ్ఞప్తి**



**సికింద్రాబాద్, విశాలభారతి :** ఎన్నికల కోడ్ ముగిసినందున బీసీ కులగణన ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కులగణన చేపడతామని అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం జీ వో నెం 26ను తీసుకువచ్చి రూ.150 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించి%శీ%దని గుర్తు చేశారు.కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాల ని కోరుతున్నాం.కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్, ఎంబీసీ అధ్యక్షుడు బడేసాబ్,నర్సింహా పాల్గొన్నారు.

## సామాజిక సేవా తత్పరులు చలసాని శ్రీనివాస రావు

**సూర్యాపేట, విశాలభారతి :** సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ పారిశ్రామికవేత్త చలసాని శ్రీనివాస రావు నిత్యం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని, అనాధలకు, అన్నార్తులను పలు సందర్భాల్లో ఆదుకున్నారని టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు బంటు కృష్ణ అన్నారు. సీనియర్ పాత్రికేయులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, సామాజిక సేవాతత్పరులు, టియు డబ్ల్యు - ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస రావు 57 వ జన్మదిన వేడుకలను సోమవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పలువురు జర్నలిస్టు మిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చలసాని శ్రీనివాస రావుకు సూర్యాపేట జర్నలిస్టు మిత్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో టియుడబ్ల్యు జె ఐజెయు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు బత్తుల మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి రెబ్బ విజయ్, కోశాధికారి గుడిపూడి రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టు తల్లాడ చందన్, ప్రముఖ కార్టూనిస్ట్ పల్లె మణిబాబు, ఆర్టిస్ట్ ఆనంద్, ఎబిఎన్ మల్లేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎరువులు, విత్తనాల కొరత రావద్దు



- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు,విశాలభారతి :** వర్షాలు ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంభందిత శాఖ అధికారులకు సూచించారు. ఇందుకు అనుగుణంగా పిఏసిఎస్ సంఘాలు పనిచేయాలని కోరారు. సోమవారం పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఆయన పరిశీలించారు. పిఏసిఎస్ పరిధిలో రైతులకు అందిస్తున్న సేవలను చైర్మన్ పాండు, సంఘం కార్యదర్శినీ అడిగి తెలుసుకున్నారు. రైతులు నకిలీ విత్తనాల భారిన పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, సకాలంలో ఎరువులు అందించాలని కోరారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురైతే తనకు సమాచారం అందించాలని కోరారు. గత సీజన్లో నిర్వహించిన ధాన్యం కొనుగోలు వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపీటీసీ రాజు, మాజీ ఎంపీటీసీ రామీ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, కార్యదర్శి ధన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి సెంటర్లో ముురిగిన కోడిగుడ్లు



**బయ్యారం ,విశాలభారతి :** బాలింతలకు పౌష్టికాహారం పేరుతో ప్రభుత్వం నుంచి వారికి కోడిగుడ్లు పంపిణీ చేస్తుంది. మండలంలోని కొత్తపేటటు అంగన్వాడి సెంటర్ లో సోమవారం గర్భిణీ మహిళ లకు కోడిగుడ్లు పంపిణీ చేయాల్సి ఉండగా ముురిగిన కోడిగుడ్లను పంపిణీ చేయడంతో పలువురు మహిళలు వాటి భుజించిన వారికి,వాంతులు , విరేచనాలతో అస్వస్థతకు గురి అయినట్లు సమాచారం. మరికొంత మంది మహిళలు ముురిగిన వాటిని సెంటర్ ఎదుట బయట పడ వేసినట్లు సమాచారం. పౌష్టికాహారం పేరుతో నాసిరకం వాటిని ఇవ్వడం ఏమిటని పలువురు మహిళలు శాపనార్థాలతో ఆగ్రహం వ్యక్తంచేశారు. దీనిపై అంగన్వాడీ టీచర్ మల్లింకాంభ వివరణ కోరగా ప్రతి నెలా ప్రతి సెంటర్ కు టెండరు దారులు నాసిరకం కోడి గుడ్లు ఇచ్చి బిల్లు పెట్టుకుంటున్నారని, వీటి పంపిణీ లో మా తప్పేమి లేదని అన్నారు.ఇప్పటికైనా అధికారులు నాణ్యమైన కోడి గుడ్లు సెంటరుకు ఇవ్వాలని కోరారు.

# నీట్ పరీక్ష ఫలితాలపై విచారణ చేపట్టాలి

- నేషనల్ టెస్టింగ్ ఎజెన్సీ రద్దు చేయాలి
- విద్యార్థులు నష్టపోకుండా రీ - ఎగ్జామ్ నిర్వహించాలి

**హైదరాబాద్, విశాలభారతి :** జూన్ 04న విడుదలైన నీట్ పరీక్ష 2024 ఫలితాలు, నీట్ పరీక్ష నిర్వహణ పై విద్యార్థులు తల్లిదండ్రుల నుండి అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నందున నీట్ పరీక్ష నిర్వహణ తీరుపై సమగ్ర విచారణ నిర్వహించి విద్యార్థులందరికీ న్యాయం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) హైదరాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారయణ గూడ చౌరస్తాలో నిరసన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడుతూ నీట్ పరీక్ష మే 05న జరిగిందని ఈపరీక్ష జరగడం కంటే ముందు పేపర్ లీక్ జరిగిందనే ఆరోపణలు వచ్చిన ఎన్.టి.ఎ. పరీక్షలు నిర్వహించింది. బీహార్ లో 13 ఈ అంశంలో మందిని అరెస్ట్ చేశారు. హర్యానాలో పరీక్ష పేపర్ తీసుకుని బయటకు వచ్చారు. ఇలాంటి అనుమానాలు అనేకం ఉన్నా ప్రభుత్వం గానీ, ఎన్.టి.ఎ గాని సరైన చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. 2024 నీట్ పరీక్షల నిర్వహణ బాధ్యత చేపట్టిన ఎన్టిఏ వ్యవహరించిన తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్టీఏ పారదర్శకత పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగువిధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్, శ్రీమాన్, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా

www.vishalabharati.com
epaper:vishalabharati.com

మంగళవారం,
11.06. 2024
హైదరాబాద్



# నందమూరి బాలకృష్ణ బర్త్ డే స్పెషల్ 'NBK109'గ్లింప్స్

నందమూరి బాలకృష్ణ సినిమా వస్తుందంటే తెలుగునాట ఉండే సందడే వేరు. 'న్యాచురల్ బోర్న్ కింగ్' గా, 'గాడ్ ఆఫ్ మాసెస్' గా తెలుగునాట తిరుగులేని ఫాలోయింగ్ ఆయన సొంతం. ప్రేక్షకుల హృదయాల్లో చిర స్థాయిగా నిలిచిపోయే ఎన్నో చిత్రాలను, పాత్రలను బాలకృష్ణ అందించారు. ముఖ్యంగా మాస్ ని మెప్పించే సినిమాలను అందించడంలో ఆయన దిట్ట. ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న బాలకృష్ణ, తన 109వ చిత్రం 'NBK109'తో మాస్ ని అలరించడానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లితో చేతులు కలిపారు. తెలుగు చిత్రసీమలో అత్యంత విజయవంతమైన నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తోంది. జూన్ 10వ తేదీన బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా.. ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక గ్లింప్స్ ను విడుదల చేశారు నిర్మాతలు. "జాలి, దయ, కరుణ లాంటి పదాలకు అర్థం తెలియని అసురుడు" అంటూ పవర్ ఫుల్ డైలాగ్ తో బాలకృష్ణ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మార్చి 8న 'NBK109' నుండి ఇప్పటికే చిత్ర బృందం ఫస్ట్ గ్లింప్స్ ను విడుదల చేయగా విశేష స్పందన లభించింది. ఇక ఇప్పుడు బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక గ్లింప్స్ మరింత ఆకర్షణగా ఉంది. రచయిత, దర్శకుడు బాబీ తన సినిమాల్లో హీరోలను కొత్తగా, పవర్ ఫుల్ గా చూపిస్తుంటారు. అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు మెచ్చేలా ఆయన హీరోల పాత్రలను మలిచే తీరు మెప్పిస్తుంది. 'NBK109'లో బాలకృష్ణ పాత్ర చాలా పవర్ ఫుల్ గా ఉండబోతుందని గ్లింప్స్ ని బట్టి అర్థమవుతోంది. చూడటానికి స్టైలిష్‌గా ఉంటూ, అసలుసిసలైన వయలెన్స్ చూపించే పాత్రలో బాలకృష్ణను చూడబోతున్నాం. అభిమానులు, మాస్ ప్రేక్షకులు బాలకృష్ణను ఎలాగైతే చూడాలి అనుకుంటారో.. అలా ఈ గ్లింప్స్ లో కనిపిస్తున్నారు.

# లొకేషన్‌లో ఆయన కొత్తగా కనిపిస్తున్నారు



దాదాపుగా పదేళ్ల క్రితం మలయాళంలో 'పట్టం పోలే' సినిమాతో హీరోయిన్ అయ్యింది మాళవిక మోహనన్. ఆ తర్వాత తమిళంలో రజనీకాంత్‌తో 'పేట', విజయ్‌తో 'మాస్టర్'. ధనుష్‌తో 'మారన్' సినిమాల్లో నటించింది. హిందీలో కూడా ఓ సినిమా చేసింది. కానీ.. తెలుగులో మాత్రం సినిమా చేయలేదు. తాజాగా ప్రభాస్ 'రాజాసాబ్'తో తెలుగులో ఛాన్స్ కొట్టేసింది. ఇటీవల చెన్నయ్‌లో జరిగిన ఓ ప్రైవేటు ఈవెంట్‌లో తన తాజా తెలుగు సినిమా గురించి మాట్లాడింది మాళవిక 'నేను సౌత్‌లో అన్ని భాషల్లో చేశాను.. తెలుగులో తప్ప. మంచి పాత్ర దొరికితే తెలుగులో కూడా చేయాలనే కోరిక బలంగా ఉండేది. టాలీవుడ్ ఆఫర్ కోసం ఆశగా ఎదురు చూశా. ఏకంగా పాన్‌వరల్డ్ స్టార్ ప్రభాస్‌తో చేసే ఛాన్సే వచ్చేసింది. 'రాజా సాబ్' ఆఫర్ నాదగ్గరకు వచ్చినప్పుడు నమ్మలేకపోయా. ఇప్పటికీ ఇది కలగానే అనిపిస్తోంది. 'ఈ సినిమాతో నీ స్థాయి పెరిగింది' అని పలువురు అంటుంటే చాలా ఆనందంగా ఉంది. 'రాజా సాబ్' ఓ భిన్నమైన సినిమా. ప్రభాస్ నుంచి ఇలాంటి కథను ఎవరూ ఊహించరు. లొకేషన్‌లో ఆయన కొత్తగా కనిపిస్తున్నారు. మంచి పాత్ర ఇచ్చి ప్రోత్సహించిన దర్శకుడు మారుతిగారికి థ్యాంక్స్' అని తెలిపింది మాళవిక మోహనన్.



# "శ్రీ శ్రీ శ్రీ రాజావారు" సెన్సార్ పూర్తి



శ్రీ వేధాక్షర మూవీస్ పతాకంపై jr ntr బావమరిది నార్నె నితిన్ , సంపద హీరోహీరోయిన్లుగా ప్రముఖ దర్శకులు సతీష్ వేగేశ్న దర్శకత్వంలో ప్రముఖ నిర్మాత చింతపల్లి రామారావు నిర్మిస్తున్న యాక్షన్ ఎంటర్ టైనర్ "శ్రీ శ్రీ శ్రీ రాజావారు". అన్ని కమర్షియల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ఇటీవలే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని U A సర్టిఫికెట్ పొందటం తో పాటు, సెన్సార్ సభ్యుల ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత చింతపల్లి రామారావు మాట్లాడుతూ " jr ntr బావమరిది నార్నె నితిన్ నటించిన ఈ చిత్రంలో అన్ని కమర్షియల్ అంశాలు ఉన్నాయి. అలాగే మా దర్శకులు సతీష్ వేగేశ్న మంచి అభిరుచి ఉన్న దర్శకుడిగా పేరుంది. ఆయన ఈ చిత్రాన్ని రూపొందించిన విధానం ప్రతి ఒక్కరిని ఎంటర్ టైన్ చేస్తుంది. అలాగే మా సినిమా ఇటీవలే సెన్సార్ సభ్యుల ప్రశంసలతో U A సర్టిఫికెట్ పొందడం సంతోషం గా వుంది.. అన్ని హంగులతో మా చిత్రాన్ని త్వరలో విడుదల చేయనున్నాం."అన్నారు.

# నందమూరి నాలుగో తరాన్ని పరిచయం చేసే అవకాశం రావడం గొప్ప భాగ్యం

**డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి**



తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీ జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ ని "న్యూ టాలెంట్ రోర్స్ @" బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. రమేష్ అత్తిలి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. నందమూరి తారక రామారావు ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకొని, హీరోగా ఎదగడానికి కావాల్సిన స్కిల్స్ అన్నీ నేర్చుకున్నారు. తన అద్భుతమైన కెరీర్‌లో ఎందరో నటీనటులను పరిచయం చేసిన వైవిఎస్ చౌదరి తన కమ్‌బ్యాక్ మూవీతో నందమూరి తారక రామారావును లాంచ్ చేసే బాధ్యతను తీసుకున్నారు. డైరెక్టర్ వైవిఎస్ చౌదరికి నందమూరి హీరోలతో గొప్ప అనుబంధం వుంది. ఆయన హరికృష్ణ, బాలకృష్ణతో సినిమాలు చేశారు. ఇప్పుడు నందమూరి తారక రామారావుని పరిచయం చేస్తున్నారు. నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రాన్ని అనౌన్స్ చేశారు. అనౌన్స్ మెంట్ ఈవెంట్ లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ.. సభకు నమస్కారం. ఈ రోజు మీ అందరిముందు నిల్చోగలిగానంటే అది నా దైవంగా భావించే నందమూరి తారకరామారావు గారి దివ్య మోహన రూపం చలువ. ఆయన దివ్య మోహన రూపం నన్ను సినిమాల వైపు నడిపించింది. పరిశ్రమలోకి వచ్చిన తర్వాత అసిస్టెంట్ గా, అసోసియేట్ గా, కో డైరెక్టర్ గా, డైరెక్టర్, నిర్మాతగా ఇలా అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్ని శాఖలు నిర్వహించిన కూడా ఇప్పటికీ నేను ఎన్టీఆర్ వీర అభిమానిని అని చెప్పుకోవడంలో నాకు ఆనందం వుంటుంది. అంకితభావంతో నమ్మిన సిద్ధాంతం కోసం కష్టపడి పని చేస్తే కన్నకలలు సాకారం అవుతాయనే ఎన్టీఆర్ గారి సిద్ధాంతాన్ని ఆచరించి ప్రపంచం వ్యాప్తంగా ఏందరో వున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నేను సంపాదించిన పేరు ప్రఖ్యాతలు, కీర్తి ప్రతిష్టలు కూడా ఆయన సిద్ధాంతాలనే పెట్టుబడిగా పెట్టి పరిశ్రమలోకి వచ్చాను. అక్కినేని నాగార్జున గారు దర్శకుడిగా నాకు తొలి అవకాశం ఇచ్చారు. హీరో గా ఎవరు కావాలని ఆయన అడిగినప్పుడు కొత్తవారిని పరిచయం చేద్దామని అనుకుంటున్నానని చెప్పాను. ఆ సమయంలో కొత్త వారితో సినిమాలు చేసే పరిస్థితి లేదు. అలాంటి సమయంలో ఆయన ఎలాంటి సంకోచం లేకుండా కొత్తవారిని పరిచయం చేస్తూ సినిమాని నిర్మించడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నాకు తొలి అవకాశం ఇచ్చిన నాగార్జున గారికి రుణపడి వుంటాను. నందమూరి తారకరామారావు గారి ముని మనవడు, మా కథానాయకుడు హరికృష్ణ గారి మనవడు, నందమూరి జానకి రామ్ గారి పెద్ద కుమారుడు నందమూరి తారక రామారావు. నందమూరి నాలుగో తరాన్ని పరిచయం చేసే అవకాశం రావడం నాకు దక్కిన గొప్ప భాగ్యంగా భావిస్తున్నాను. జానకి రామ్ కన్న కలని నడిపించడానికి వచ్చిన మధ్యామాన్ని నేను అని భావిస్తున్నాను.

# లైగర్ బ్యూటీ తీరని కోరిక...!

సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో ఉన్న హీరోలకు, హీరోయిన్స్ కి ఇతర టెక్నీషియన్స్ అందరికి డ్రీమ్ రోల్ లేదా డ్రీమ్ ప్రాజెక్ట్ ఉంటుంది. చాలా మంది డ్రీమ్ రోల్ చేయలేరు, చాలా మంది టెక్నీషియన్స్ డ్రీమ్ ప్రాజెక్ట్ చేయకుండానే కెరీర్ ను ముగించిన సందర్భాలు ఉన్నాయి అనేది ఇండస్ట్రీ వర్గాల మాట. ఇప్పుడు అనన్య పాండే గురించిన ఆసక్తికర చర్చ జరుగుతుంది. బాలీవుడ్ స్టార్ కిడ్ అయిన ఈ అమ్మడు తక్కువ సమయంలోనే మంచి గుర్తింపు దక్కించుకుంది. హీరోయిన్ గా తెలుగు లో లైగర్ చేసి ఫ్లాప్ అయినా కూడా బాలీవుడ్ లో మాత్రం ఈ అమ్మడికి మంచి ఆఫర్లు వస్తూనే ఉండటం విశేషం. తాజాగా ఒక జాతీయ మీడియా సంస్థతో మాట్లాడుతూ తనకు తమిళ హీరో విజయ్ తో కలిసి నటించాలనే కోరిక ఉందంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం గోట్ సినిమాను వెంకట్ ప్రభు దర్శకత్వంలో చేస్తున్న విజయ్ ఇటీవల తన రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటించిన విషయం తెల్సిందే. అలాంటి విజయ్ తో సినిమా చేయాలని అనుకోవడం, అదే తన డ్రీమ్ రోల్ అంటూ అనన్య పాండే చెప్పడం చర్చనీయాంశంగా మారింది. రాజకీయాలతో బిజీ అవ్వబోతున్న విజయ్ సినిమాలు ముందు ముందు చేయడం అనుమానంగానే ఉంది. కనుక అనన్య పాండే కోరిక తీరక పోవచ్చు అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అనన్య పాండే లైగర్ సినిమాలో చేసిన పాత్రకు మంచి స్పందన వచ్చింది. తన అందంతో ఆకట్టుకుందని అంతా అన్నారు. అయితే ఈ అమ్మడికి టాలీవుడ్ నుంచి మరిన్ని ఆఫర్లు దక్కడం లేదు. కనుక బాలీవుడ్ కే పరిమితం అయ్యింది. సౌత్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడం కోసం విజయ్ వంటి సౌత్ స్టార్స్ పేర్లు ప్రస్తావిస్తుందని కొందరు అంటున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.